ఆంధ్రభూమి వినోదవిజ్ఞానసంచిక

ఆదివారం, 21-11-1976

కన్నెశాపం

"అబ్బాయ్ యీ సంబంధం మనకు వద్దురా. ఎంతకట్నం యిచ్చినా వద్దే వద్దు." రామలక్ష్మమ్మగారు ఠంకా మీద దెబ్బకొట్టినట్లు చెప్పారు. కొడుకు రామారావుకు.

"ఏం ఏమయిందమ్మా? ఎందుకు వద్దంటున్నావు?" ఆశ్చర్యంగా అడిగాడు రామలక్ష్మమ్మ గారి కొడుకు రామారావు. అతనికి ఆశ్చర్యమే మరి. రామారావుకిస్తామన్న అమ్మాయి కనకలత నిజంగా కనక లతే. దానికితగ్గట్టు ఆ అమ్మాయినన్న రామలక్ష్మమ్మగారు అడిగిన కట్నం కూడా యిస్తామన్నారు. రెండో పెళ్ళివాడైన రామారావుకు యింతకంటె పంచి సంబంధంఎక్కడ వస్తుంది?

బంగారం లాంటి కోడలు అడిగి నంతకట్నంతో వస్తోందని పిన్నటి వరకూ అతి సంబర పడిపోయిన రామలక్ష్మి యీ రోజున యిలాగ అందంటే దానికొక్కారణం రామారావుకు బోరపడ లేదు.

"ఇంకా యేం అవ్వాలిరా మన కిస్తామన్నారే ఆ పిల్ల అక్క విధవని"

"ఏమిటి విధవనా. ఆ దేమిటి అవిధ భర్త ఎక్కడో బొంబాయిలో వున్నారని విన్నాను" రామారావు ఆశ్చర్యంగా అడిగాడు.

కాదురా నాయనా. దీని అక్కకు మొదటి మొగుడు పెళ్ళయిన రెండు నెలలకే పోయాడుట. అప్పటికి ఆ అమ్మాయి నెల తప్పిందట. తరువాత ఆడ పిల్ల పుట్టిందట. ఆ అమ్మాయివీ, వంటిపిల్లనీ ఆ అమ్మాయి వినతల్లి బొంబాయి తీసుకెళ్లిందట. ఆ వినతల్లి బొంబాయిలో వుంటుంది. అక్కడనే బి. ఎ. చదువుకుందిట. యీ పెళ్లి కూతురి అక్క. తరువాత అక్కడినే ఎవర్నో పెళ్లి చేసుకుందిట. అది పెళ్ళా? పేరుకులా? వాడెవరో తలకి మాసిన వాడు కాబోలు లేకపోతే రెండోపెళ్లి దాన్ని చేసుకుంటూరా? దాని చెల్లెలు మనింటి కోడలు అని చెప్పుకుంటే తలెత్తుకు ఊరగ్గలమా? వయం చేసుకున్నాక తెలియలేదు. ముందరే తెల్సింది. అందుకనే కాబోలు మనం అడిగిన కట్నానికి వెంటనే తల వూపాడు.

వయం అమ్మా ముందరే తెల్సింది. కాలం యింతకీ, ఆ అమ్మాయికెలాగ బుద్ధి లేక పోయిందో ఒక పిల్లాడిని కని మళ్ళీ పెళ్లి చేసుకుంటుందా?" రామారావు తను కూడా రెండో పెళ్లి వాడేనని, తనకూ రెండేళ్ల కొడుకున్నాడని మరిచిపోయినట్లు మాట్లాడాడు. మరిచిపోయినట్లు మాట్లాడాడో లేకపోతే తను మగవాడు కదా ఎవరాలేదనుకున్నాడో!

నిజం నాయనా కాలం అలా వుంది. నువ్వు కడుపున పడిన ఏడు నెలలకే ఆ మహారాజు వెళ్ళిపోయాడు. అప్పటికి నాకు పదిహేనేళ్లు. ఆయననే తల్చుకుంటూ, కడుపులో కదుల్తున్న నిన్ను తలుచుకుంటూ గడిపేసాను నాయనా. తరువాత నువ్వు పుట్టావు. నిన్ను కంటికి రెప్పలా పెంచుటమే నా కర్తవ్యం అనుకున్నాను. అంతే కాని యివన్నీ ఎరుగుదువా?" రామలక్ష్మి గారు తన గతాన్ని రంగులు పూసుకుని మాట్లాడాడు.

రామలక్ష్మి గారికి పదిహేనవ ఏట భర్త పోవటం నిజమే. అప్పటికి ఆమెకు ఏడో మాసం అన్నదీ నిజమే. తదుపరి రామారావు పుట్టాడు. విధవ యిన పదహారేళ్ళ వయసుకు కోరికలు ఎక్కడికి పోతాయి? దొడ్లోకి పోయి వస్తానని యింట్లో చెప్పి, తోటల్లోకి పోయి వక్కింటి కనకారావును కల్సుకునేది. అలాగ రహస్యంగా అప్పుడప్పుడు కలుస్తుంటే వారు కనకారావు రామలక్ష్మిలు. ఆ విధంగా రహస్యంగా ఆమె కోరికలు తీర్చుకునేది. ఆ విషయం యీనాడు మరిచిపోయినట్లు మాట్లాడుతోంది రామలక్ష్మి. సాటి ఆడదాన్ని వెక్కిరించడం ప్రారంభించింది.

యింతకీ ఆమె తూరుపు యింటిపేర ఏ మొగుడిది పెట్టిందో" వక్కా అమ్మలక్కల్లా. సంస్కారం. సభ్యత లేని మనిషిలా అన్నాడు బి. ఎ. చదివిన రామారావు.

"ఏమో ఎవరింటి పేరైనాపెట్టుకోనీ వాళ్ళ పిల్ల మనకొద్దు నాయనా" రామలక్ష్మి అంది.

"సరే. మధ్యవర్తి సుబ్బారావుకి చెప్తాను" రామారావు అన్నాడు

* * *

"మాకావా వాళ్ళకూడా పనస అమ్మాయి గురించి తెలిసిపోయింది. ఆ పెద్ద పిల్ల విధవయి మళ్ళీ పెళ్లి చేసుకుంది అని తెల్సింది. అందువలన యీ రెండవ పిల్ల మాకబ్బద్దేదు. అని మధ్యవర్తి ద్వారా కబురు చేశారు" కనక లత తండ్రి రాజేశ్వరరావు గారు భార్య సౌభాగ్యమ్మతో అన్నారు.

"ఆ! అవునా? అల్లాగన్నారా?" నిరసనంగా అన్నారు సౌభాగ్యమ్మగారు. అనాడే చెప్పాను. వీళ్ళు దాన్నీ మీ చెల్లెలు దగ్గరకు పంపవద్దని. మీ చెల్లెలన్నది. బొంబాయిలో అక్కడ అంత తప్పుపట్టరు. కాని యిప్పుడు చూడు. ఆ నాడు పిల్ల బెంబేలు పడిపోతోందండి. అక్కడికెళ్తే మనళ్ళాంతి

డాక్టర్ చంద్రిక

పుంటుంది. వెళ్లనివ్వండి అంటూ పంపావు. అక్కడ మీ చెల్లెలు నేను వద్దంటున్నా వినకుండా చదువులో పెట్టింది. బి. ఎ. చదువుతూ అది ప్రేమించానంటూ దాని క్లాసుమేటు రఘుని పెళ్లి చేసుకుంది.

"బాగుంది అది అలాంటి వెధవపని చేస్తుందని నాకు తెలుసా" సౌభాగ్యమ్మ అంది" అయినా ఆ అబ్బాయి కూడా మన కులమే కదా" మళ్ళీ సౌభాగ్యమ్మే అంది.

"యిక్కడ కులం గురించి కాదు గొడవ. అడది మళ్ళీ పెళ్లి చేసుకుంది అని వాళ్ళు అనేది." విసుగ్గా అన్నాడు రాజేశ్వర్రావు గారు.

తలి తండ్రుల సంభాషణ విన్న కనకలత కోపంతో బుసలు కొట్టింది.

"నాన్నగారూ ఎందుకు మీరిద్దరూ అక్కని తిడతారు? అక్క ఏమంత కాని పని చేసింది" కోపంగా అంది కనకలత.

"ఏమిటే చెప్తున్నావు. కాని పని కాదూ. విధవ అయిన ఆడది. పెళ్ళి చేసుకుంటే అప్రతిష్ఠ కాదూ. లోకం పూరుకుంటుందా" సౌభాగ్యమ్మ అన్నుమంది.

"అప్రతిష్టా ఏమిటమ్మా నువ్వనేది. చిన్న తనంలో భర్త పోయాడు. పక్షి నిజేపంలా పెళ్లి చేసుకుని హాయిగా సంసారం చేసుకుంటోంది. అంతే కాని చాటుమాటుగా ఎవరితోటో తిరగ లేదు కదా. యింక లోకం అంటావు హూ. ఎవరు యీ లోకంలో వున్నది. నువ్వూ, నేనూ, నాన్నా మరి మనలాంటి వాళ్లు."

"చాల్లే నీ ప్రభావం. యిప్పటికి ముప్పై మంది పెళ్ళికొడుకులదాకా వచ్చి, చూసి వెళ్ళారు. అందరూ అది చేసిన వెధవ పనికి వెనక్కి వెళ్ళి పోయిన వాళ్లే. దాని పని వలన యిప్పుడు బాధపడ్తున్నది ఎవరు? నువ్వూ మేము. అది అలాగ చేసిందే అని కుమిలిపోతుంటే దాన్ని వెనకేసు కొస్తావా?" కసుదుకుంది సౌభాగ్యమ్మ గారు.

"దాన్ని వెనకేసుకుని. ముందేసుకుని అని కాదమ్మా నే చెప్పేది. యిప్పుడు నన్నిద్దామనుకున్న పెళ్లి కొడుకు కూడా రెండవ పెళ్ళివాడు కాదా? అతను మళ్ళీ పెళ్లిచేసుకోవటం లేదూ. అలాగే అక్కా చేసుకుంది."

"బాగుందే నీ వరస. మగ మహారాజు ఏం చేసినా చెల్లుతుంది. కాని అడది అలాగ చేస్తే లోకం హర్షించదమ్మా" యీసారి నెమ్మదిగానేసుబ్బారావుమిచ్చారు సౌభాగ్యమ్మ గారు.

ఏమిటో లోకం లోకం అంటావు. మన మందరమూ యీ లోకంలోని వాళ్ళమేకదా! అసలు ఎవరినో అనలు ఎందుకు! కన్నతలితండ్రులు మీరే అన్నని యింతదాకా చూడలేదు. ఆమె పెళ్ళిచేసుకుందని రాకపోకలు మాని వేశారు.

వెలివేసినట్లు చేశారు.

చాల్లే లోపలకువెళ్ళు రాజేశ్వరరావు గారు అన్నారు.

అయనకనకనక లత పెండ్లి ఒక విషమసమస్యగా తయారయింది. అందుకని చాలా బాధ్గా, కోపంగా, కసిగా వుంది. ఎవరిమీద ఆకోపం కసియో ఆయనకే అర్థంకావటంలేదు.

కనకలతకి తానుమాట్లాడినదాంట్లో తప్పేముందో అర్థం కావటంలేదు. తన అక్కకు చిన్నతనంలో భర్తపోయాడు చదువుకుంది. అక్కా రమణావ ప్రేమించి పెళ్ళిచేసుకున్నారు. వాళ్ళిద్దరికి ఏబాధలేకుండా సుఖంగా వున్నారు. మరి సంసారానికి యీ యేడు పెందుకు? తనని పెళ్ళిచేసుకోటానికి కయపడటమెందుకో అర్థం కాలేదు. నాలాగా అలాంటప్పుడు భార్యపోయిన మగవాడు పెళ్ళిచేసుకోగాలేంది. భర్త పోయి ఆడది ఎందుకు చేసుకోకూడదు? అనలేరూల్సు ఎవరు పెట్టారు. ఎప్పుడు పెట్టారు?

తనకు అమెకొక ఆలోచనతట్టింది రామారావుకి వుత్తరం వ్రాయాలి. అందులో తన ఆలోచనలన్నీ పొదగాలి

ఎక్కడనుండా అని ఆ తృతతో విప్పారు రామారావు.

భార్యపోయిన రామారావుగారికి

మాఅక్కయ్య మళ్ళీ పెళ్ళి మీ కర్థంతరం

మీ మళ్ళీ పెళ్ళి నాకర్థంతరం.

నన్నే పెళ్ళిచూపుల్లో యీపెళ్ళి మీ కిష్టమా అని అడిగి వుంటే మా అక్కయ్య మళ్ళీ పెళ్ళి చేసుకున్నది. నిన్ను చేసుకోటానికి మీరు సుముఖులా అని అడిగి వుంటేదాన్ని.

దానికి మీరు అమోదంతెలపకపోతే మీతో పెళ్ళికి నా అసహ్యాన్ని తెలియ జేసేదాన్ని.

అర్థచ్చివంతులు నా అసహ్యాన్ని మీరాయితే అందుకోకుండా తప్పించు కున్నారు. మీ అన్కి మళ్ళీ పెళ్ళి పెళ్ళి పెడితో నా వంతయింది అలాంటి దేనిని అర్థాలు. నువ్వెల్లాగా సిద్ధిస్తావు. మళ్ళీపెళ్ళికి.

అక్కవాళ్ళకి మగవాళ్ళకి సమాన హక్కులు. సమాన బాధ్యతలుఅన్న విషయాలు మరచిపోతున్నారు. అందు వలన నీరుకూడా మళ్ళీ పెళ్ళికి అనర్హులు. మీకు మళ్ళీపెళ్ళి కావాలని కాపాడు సంబంధుత్నా."

ఒక కన్య

ఆ వుత్తరం చదువుకున్న రామారావు అవాక్కయి నిల్చుండిపోయాడు. ఆకన్నె కాపానికి. ఆ కాపాం వెనక వున్న ఆమె హృదయపు ఆక్రోశానికి.

రామరాజు సత్యలోక యాత్ర

"సృష్టి నున్నా వంటిది. అది అక్కడో. అంతమా అక్కడే. అది బిందువు వర్ధ బయలుదేరిన ప్రకృతి మంత్రగత్తె రకరకాల గారడీలుచేసి తిరిగి అదిందువుదుచేరడమే ప్రళయం. "సృష్టిస్థితి" ఏకమైపోవడమే "సృష్టి" లయింపడం అన్నమాట.

అప్పుడు వరాహర సృష్టి నిత్యసత్యమైన పరబ్రహ్మలో లీనమవుతుంది. చతుర్దిశ దువనాలలోనిశ్శబ్దం. గాఢాంధకారం పేరికొంటాయి. గోళాలన్నీ మహోద్భవంలోకలిసిపోతాయి. సర్వత్రా జలమే కనిపిస్తుంది.

ఆ జలం మండి తిరిగి గోళాలు ఆవిర్భవిస్తాయి. కొత్త సృష్టి ప్రారంభ వేళ వాత జీవులను గతిలిస్తుంది. కర్మ, దర్మఫలానుసారం తిరిగి జన్మ ప్రతిపాదింపబడుతుంది. క్రిందటిసృష్టి అరంభం నుండి లయించే వరకు గడిపిన జీవుడిచ్ఛిన పదార్థాల అన్నవైతన్యాలకు పునర్జన్మ ప్రసాదించే కార్యక్రమం అంతా సత్యలోకంలో జరుగుతుంది. అక్కడ 'అసత్యా'పికి తావు లేదు. 'అధర్మాని'కి అన్నాదరం లేదు. లంచాలకు కాగితాలుమారవు. 'రాజకీయాల'కు న్యాయస్థానాలు తలలువంచవు. బడు ఖండాలకు చెందిన జీవరాసియేకాక చతుర్దశ భువనాలలోని చరాచర వస్తుజాల మంతా అనాదు అక్కడ"ప్రాసిక్యూట్" చేయబడుతుంది.

వ్యక్తి జన్మించిన దేశానికి, కాలానికి, జాతికి, వయస్సుకు, వలుకుబడికి అతీతమయిన అతడి మానసికనిగ్రహం పరిణతి, ఆధారంగా సత్యలోకంలో న్యాయవిచారణ జరుగుతుంది.

ఈ జన్మలో ఈ దేహంతో వ్యభిచరించినవారు. పచ్చేజన్మలో దాంపత్య సుఖం నోచుకోలేదు. లంచాలుగ్రహించే వారు మరు జన్మలో మంచాలకు నోచు లేక మోళ్ళపడ్డ ప్రతితే పుడుగులవు తారు. వారికి సరిగా ఆహారం దొరకదు. ఇలాగే ప్రతి దిన్న విషయానికీ తగిన విధంగా శిక్షలు మంజూరు చేయబడతాయి....."

సాంఘికశాస్త్రానందు, మరకలో ఇచ్చిన గంభీరోపన్యాసం అనాదు శ్రోతలను

"రంగనాథ్"

భయ విభ్రాంతులను చేసింది. రాగిజన్నె జటాజూటంతో, గడ్డంతో, బంగారుపై దేవ ప్రభలతో న్యాయజీవి తీపిని దృక్కులు అందరివోపు చిమ్మిన ముద్రు చేశాయి. అందరిన్నా మ్రుడుగా భావు కతకు లోనయినవారు రామరాజు.

సత్యలోకం చూడాలనే తహతహ అతనిలో బయలు దేరింది. అసత్య లోకంలో న్యాయపీఠం ముందు తన శత్రువులకు విధింపబడే శిక్షలు మంజూరు చేయబడే మరు జన్మలు గురించి రకులారా పీకించి. తరలు ఎగురవేయాలనే కాంక్ష రామరాజులో తిష్ఠ వేసింది.

అంతకన్న అతనికి పరలోక వాంఛ వచ్చి పట్టు పటపట కొయక్కున్నాడు.

"కాలం విలువ తెలుసుకోకుండా ఎన్నాళ్ళో తిరిగిన నీమీద నీకు కోపం రావాలి. కాని ఈ లోకంలో తిరగని ఆ యంత్రంపై ఎందుకు ఆగ్రహిస్తావు?"— అన్న మాటలు వినిపించాయి రామరాజుకు. అతడు చుట్టూ చూశాడు. ఏమీ కనబడలేదు. ఎప్పుడూ అక్కడ ఉన్న తాడుకూడా లేదు. అయితే ఆ మాటలు మిగిలిన వారికి వినబడలేదు కాబోలు-ఎవరి గొడవలో వారున్నారు. అక్కడ దేశాలవారీగాకాక మతాల వారీగా కార్యాలయాలు ఏర్పాటు చేశారు. తన వారెవరయినా కనిపిస్తారే రేమోనని వెతుకుతున్న రామరాజుకు హిందూ "ఆఫీసు" కనబడింది.వెంటనే అతనికి మద్రాసులోని"హిందూ పేపర్" కార్యాలయం గుర్తుకు వచ్చింది.

సత్యలోకంలో కూడా వార్తా పత్రికలు ముద్రింప బడతాయన్నమాట—అనుకుంటూ అటు దారితీశాడు. వారిలో కనిపించిన శ్రీ కృష్ణునకు, నమస్కరించి—"మురళీ మోహనా! నన్ను నరక కూపంలో పారేయకు. కృపా నాగచదువు కదా! ఈ దీపుజ్జిని దయతలచి స్వర్గానికి పంపించు నేను పని చేస్తున్న దినపత్రికలో నీగురించి ధారావాహికంగా పరిశోధక వ్యాసాలు ప్రచురించి నీకు "పాప్ లాట్రీ" పెంచిన పాత్రికేయుణ్ణి అనుగ్రహించు పూల మాలలు సమర్పించిన దుష్టుడు దయతలచిన పరంధామా! అకిరీటాలతో నన్ను అర్చించాను. దయచూపు"— అని రామరాజు కృష్ణునకు వినయ విధేయతలతో మ్రొక్కుకున్నాడు.

అప్పుడు కృష్ణుడు మంద హాసం చేసి—"ఇక్కడ నేను ఒక ఉద్యోగిని. నీ దరఖాస్తు పైకి పంపిస్తాను. ఆపై పరబ్రహ్మయిష్టం—" అని విలాసంగా నడిచిపోయాడు.

తదేరంగా అతని పైపు చూచిన రామరాజుకు ఆదివారం పేపరు చూసే సబ్-ఎడిటర్ గుర్తుకు వచ్చాడు.

"నాయనా! నీ వ్యాసం నేను ఎడిటరుకుపంపిస్తాను. ఆపై నీ అదృష్టం"— అని ఆదివారం ప్రత్యేకాకుబందం చూచే సబ్-ఎడిటర్ ఈ కృష్ణుడే అనుకున్నాడు.

ఏమిటి అదృష్టాన్ని మించి ఎవరికీ యేమీ రాదు. అంత మాత్రానికే అర్థం చేసు వాడేనో చిన్న వాడయినట్లు 'పిరియస్' మీదం పెట్టి వెళ్ళి పోవటం కృష్ణుడికేమైనా నిజమా తలుచా? అనుకుంటూ నడుస్తున్న రామరాజుకు దూరంగా ఏసుక్రీస్తు కనబడ్డాడు. అతని చుట్టూ క్రైస్తవులు గుమిగూడి "ప్రభువా మేమంతా నీ బిడ్డలం మాకు 'హెవెన్'లో మంచి రొట్టి, నీళ్ళాకావు నీవు దయచేయుము" అని ప్రార్థిస్తున్నారు.

మిషిష్టరు చుట్టూ పోయే జనం గుర్తుకు వచ్చాడు రామరాజుకు. నవ్వుకుంటూ అంతకు హిందూ కార్యాలయం లోపలికి రాబోయాడు. గేటు వద్దగల పెద్ద 'ట్యా'— కొత్తగా పడువలయిన వలన చిత్రం చూడడానికి పరిగబడే జనంవలె ఉన్నారు.

గింజుకొని పోయి 'గేట్‌కీపర్'కు లంచమేమో, పణమేమో, పారేసో, తన పరిపయం చేసుకొనో, అందరికన్నా ముందు లోపలకు పోవాలనుకున్నాడు రామరాజు.

"ఇది లంచాలకు స్థానం కాదు. పంచనలు చేయాలనే తలంపులు పెట్టుకొనివచ్చా" అనే మాటలు అడ్డాపూర్వకంగా వినిపించాయి.

"సంకల్పాన్ని వదిగట్టి ముందు హెచ్చరికలు చేయుచు యంత్ర ప్రగతి జరిగిందా ఇక్కడ? అట్టా!" అనుకొని ఎలాగయినా ముందు పోవాలని 'గేట్ కీపర్' దగ్గరకు వచ్చి "ఏమోయ్! నేను పత్రికా విలేకరిని. ప్రధాన మంత్రితో బాటు నేనూ వెళుతుంటాను. నన్ను పోనీయ్! మా పేపర్లో నీకు మంచి 'పబ్లిసిటీ' ఇస్తాను"— అని బ్రతిమిలాడాడు.

"ఇదుగో బాబూ!" అతడు సౌమ్యముగా తెలుగులోనే సంభోధించాడు.

భూలోకంలోఅయిలేగూర్చాలుహింటీలో కనిపి కొడ్తారు. అలాంటిది యిక్కడ తన చూత్యభాషలో సౌమ్యంగా మాట్లాడుతున్న అతని పైపుకి రామరాజు ఎంతో ఆశ్చర్యపోయాడు.

"బాబు! ఇక్కడ జీవుల పాపపుణ్యాలు ప్రధానమయినవి. అక్కన్నిరచే కౌంటర్ దగ్గరకు వెళ్తే మీకు ఒక కార్డు వస్తుంది. అది తీసుకుపోండి" గేట్‌కీపర్ సౌమ్యంగా అన్నాడు.

* * *

రామరాజు తడూరుపుంటూ అక్కడ ఉన్న చేరే నరికి ఒక కౌంటర్ దగ్గర

(మిగతా నివ పేజీలో)

ఆయుర్వేదములో శస్త్రచికిత్స

పురాణ వైద్య పద్ధతులలో ఆయుర్వేదము బహు సమ్రద్ధమైనదై యున్నది. ఆయుర్వేదానికి సంబంధించిన పెద్ద భాగము గనుక దీని కాయుర్వేదమను పేరు వచ్చినది. ఆధ్యాత్మిక విద్యార్థనకు గావలసిన శరీర సామర్థ్యమును గాపాడు కొనుటకును. సాత్త్వికాహార పరిజ్ఞానమునకును ఆయుర్వేదము పాదాంగమై వేదశబ్ద వాచ్యమై యున్నది.

శారీర భాగము. చికిత్సాభాగము. రోగ నిదాన భాగము బాలరోగ చికిత్స, శల్యచికిత్స, శిరో రోగ చికిత్స విషతంత్రము మొదలగు అంగములు గలదీ శాస్త్రము. వీటి యన్నింటికిని సహజమైన పరిణామమన్నను పరిణామ కాలమునుండి తగిన సమర్థులు వైద్య శాస్త్రాధ్యాసము చేయక పోవుటచేతను, ప్రశ్నలమై బహు విశాలమై యుండుట చేతను కొన్నిశాఖలు మాత్రమే ఆచరణలో వచ్చుచున్నవి. సర్వాయుర్వేద శాఖలందు పరిజ్ఞానముగలవాడు ప్రస్తుత కాలమున లేరనయే చెప్పవచ్చును. అల్లోపతి వైద్యశాస్త్రమునకిచ్చిన ప్రాధాన్యతలో పదవ భాగము ఆయుర్వేదమున కిచ్చిన యెడల మెంతో ప్రగతి జరిగి యుండెడిది. ఏలయన అల్లోపతి చికిత్స ప్రత్యేకమైన రసాయనిక నిర్మాణము గల యౌషధములతో జేయబడునది. ఈ యౌషధములలోనే యొక దానిని కూడా తగినంతగా వైద్యుడు తనకుతాను అప్పటికప్పుడు తన చిన్న వైద్య శాలలో సృష్టించుకొన జాలడు. కాని ఆయుర్వేద వైద్యునకింటిచుట్టును ఔషధములే. చెట్లన్నియు అమృతపు గుటికలే వాటి ఏ మోతాదును ఆయుర్వేద శాస్త్రజ్ఞుడైన నిర్ణయింప గలడు. ఇదియే ఆయుర్వేద శాస్త్ర రహస్యము. ఉదాహరణకు ఒక పెన్సిలిన్ ఇంజెక్షన్ పనికొక చిమ్మెడు త్రిఫల చూర్ణముపొడి చేయగలదు. ధర అనేక రేట్లు తక్కువ. ఇట్లనేకోదాహరణములు గలవు. ఎంతటి ఉపౌషధమును గాని తన చిన్న వైద్యశాలయం దాయుర్వేద వైద్యుడు తయారు చేసికొనగలడు. నేటివరకును ఫార్మసీ యౌషధములు తన్నను ఇట్టి స్వంతముగా జేసికొన్నవే యెక్కువ ఫలితముల నిచ్చుచున్నవి. ఇట్లాయుర్వేదము సాధించిన వాటిలో అతి సున్నితమై రాజాదరణ యుక్తమైనది శస్త్ర చికిత్సాభాగము. కాపునేనేసుత్రుతాచార్యుడు"అష్టాంగస్వాస్థ్యయుర్వేదతంత్రేష్వేతదేవాదికమభిహితం అతక్రియా కథనాత్పర్యతత్త్వ సామాన్యత్వ" అను సూత్రమును దెలిపినాడు.

"తదిదం శాశ్వతం పుణ్యం స్వర్గ్యం యశస్య మాయుష్యం వృత్తికరంచేతి" అని శల్యతంత్ర పపిత్రతను గూడా నొక్కి చెప్పినారు. పరియొకచోట శస్త్రచికిత్సకు గావలసిన యౌషధ్రుల సంగ్రహించు విధానమును సూచించు సందర్భమున శ్రీ సుశ్రుతాచార్యుడే సూచించినాడు. "గోపాల స్త్రీవసా వ్యాధా యేచాన్యే వనచారిణం। మూలాహారాశ్యయేతే భ్యోభేవజ్య వ్యక్తి రివ్యతే"అని దీనిని బట్టి ఆయుర్వేదపెంత విశాలమో తెలియగలదు.

మొన్నమొన్నటివరకు పలురకముల వారు భిక్షై వల్లెవల్లెలనిదిరిగెడివారు

అప్పన్ కందాడై
పెరుమాళ్ళాచార్యులు

ఒక్కొక్కరి దొక్కొక్క రకమైన యాచన పద్ధతి. పెద్దమ్మెలాట్లు భిక్షై బయలుదేరుముందు తమ శరీరమున కొకరకమైన యౌషధద్రవమును బూసి కొనెడిది. ఆ ద్రవ ప్రభావమున పూయబడిన భాగము కోసినను బాధ తెలియనంతగా మొద్దుబారిపోవును. అట్లే తమ వంటిపాపల శరీరములకును నా ద్రవము బూసెడిది. నిస్పృహుని జేసెడిది. ఇక భిక్షనుండి వెళ్ళగానే గాయమాను మాన్పు ఔషధి ద్రవమును దుర్దెడిది. కొన్ని దినములలో గాయము మానును. ఇట్లు శరీరములోని నాల్గంగముల వంటలు దీరునరికి మొదటి యంగమున కైన గాయము మానును. పూర్వక్రమము కొనసాగగలదు. కావుననే సుశ్రుతాచార్యుడు త్రైశ్లోకములో గోపాలురు భువులు, ఎడుకలవారు, వనచరులు, కందమూలములిడిని జీవించువారు రసనిద్దులు మొదలగువారి సాయమున నోషధుల సంపాదింపవలెననినారు. వాస్తవమునకు పెద్దమ్మెలవాని చేతి ఇడదెబ్బ తక్కువేమీ యుండదు. కాని వాడు శరీరముపై పూసికొనిన యౌషధుల ప్రభావమున నా దెబ్బ యనుభవమనబడదు. వాడే కొట్టుకొనియు,బాధపడడు వాని శరీరమునుజూచి బూసికొనాడని యసహ్యపడెడిదిగాని వాని శరీరమున కున్న పన్ని యౌషధ రసములని గ్రహింపవలాలము. తెంపలి చెట్లలో కొన్ని రకముల చెట్ల రసమును శరీరమునకు బూసికొనిన శరీరము శస్త్ర చికిత్స కనుకూలమగును. ఇట్లే గాయము మానువరకును వేయవేడుగా నొవధు లుపయోగపడగలవు. నే డట్లో పతిలోని శాస్త్రాదులన్నియు కొద్దిమార్పులతో ఆయుర్వేదములో నుపయోగింపబడినవియే. ఆయుర్వేదములో తక్కువ వెలగల అమూల్యమైన సాధనముల నుపయోగించి ప్రగతి సాధించుటను తెలిసికొనవలెననిన మనమింకను ఆయుర్వేద మరయవలెను.

గర మాహాత్మ్యము

పూర్వమనితుడను రాజు అమోర్య రాజధానిగా ప్రజలను పాలించుచుండెను. సూర్య వంశమువాడైన యీ తని కాలమున శకిందులు, హైహయులు: శాలజంఘులు మున్నగు శత్రువులు ప్రబలి యతని నోడించి యధరువుల పాలుజేసిరి. బలహీనుడగు నా రాజు హిమవత్పర్వత ప్రాంతములో కృగుతుంద పర్వత ప్రాంతమున వ్యవనాశ్రమమున తన యిరువురు భార్యలతో గూడా తలదాచుకొని కొన్నాళ్ళకు చనిపోయెను. ఆ తని భార్యలిరువురును నా ఋషినే సేవించు చుండిరి. అయితే వురిలో చిన్నది పెద్దదైన కాలికి లోనగమున గరుడుగలిగి తనివేసినది. కాని కాలింది వ్యవనుని వర ప్రభావమున నుండి ప్రసూతయై తే జోబల పరాక్రమములు గల మగ శిశువును గనినది. ఆ శిశు జననముతో నాదు కడుపులోని గరముగూడా తారిపడినది. గరముతో సహా జనించిన వారు గనుక నతడు సగరుడైనాడు. ఈవృత్తాంతము పురాణేతిహాసములలోకానవచ్చుచున్నది.

ఈ గరమనబడు కృత్రిమ విషమును గూర్చి వైద్యశాస్త్ర గ్రంథములలో కానవచ్చుచున్నవి.

శత్రువును స్వాధీన నిచుకొనుటకై శత్రువారికి గరము నాహారమునగలిపి యిప్పింతురు. రాజులకు ప్రీయాతి ప్రియులైన సేవకులు శత్రు ప్రేరణచే గరము నాహారములో గలిపి యిత్తురు. దీనినే "పాకాభ్యాసం ప్రయోగ క్రియా రాజ్ఞి వారాతి దోరితా గరమాహార సంయుక్తం యదుద్దిష్ట సన్నివర్తిసి" అని యష్టాంగ హృదయకర్త వాగ్భటాచార్యుడు నిర్వచించినాడు.

పైని శాస్త్ర పురాణాదుల దృష్టాంతములబట్టి గరమనబడు నొక విషమేకేవ ముండెనేనియు దానిని పూర్వ కాలము నుండియు తమయిచ్ఛ సిద్ధికై ఎడని వారికో, చేటక్కరి వారికో, ఇరుగుల పాటు జేయుటకో మానవులుయోగించు కొనుచుండెడి వారని తెలియుచున్నది.

గరముయొక్క నిర్మాణము

కాహుతరతల అనేకములైన ఇం

(మిగతా నివ పేజీలో)

శ్రీమద్రామాయణ మధురస నిష్యందిని—8

అమృత విద్య

(ఆంతరాదిత్య విద్య, సమవిద్య, బ్రహ్మవిద్య, మృత సంజీవని యను నామములతో నిర్దేశింపబడిన అమృతవిద్య, శతాక్షరీ గాయత్రి మంత్రము నందును, రామాయణమున ఆదిత్య హృదయము నందును, యజుర్వేద భాగమగు రుద్రాధ్యాయమునను నిక్షిప్తమై యున్నదని ప్రస్తావింపబడినది. దాని గురించి మరికొన్ని వివరములిట నీయబడును.)

ఈ విద్యకు ప్రథమ ప్రవర్తకుడు వేదమయుడగు బ్రహ్మ. లోకమునకీ విద్య ననుగ్రహించిన వారిలో ప్రథముడు. పవిత్రమహర్షి. (అటుతర్వాత నావిద్య నెందరు ప్రచారంలోకిదెచ్చిలోవారందరును-దీనిని గోప్యాతి గోప్యముగా పరిగణించిరా విపరములు మరొక పర్యాయము విశదీకరింపబడును) ఆ మహర్షి శాశ్వతత్వము(చిరంజీవిత్వము) సాధించుటకు జేసిన ప్రయత్నము, పరిశోధన ఫలితము శతాక్షరీ గాయత్రి. (శతాక్షరోచ్చారణ కొలవ్యానినీ (అభ్యాసాతిశయా) విద్యా శతాక్షరీవిద్యా ఇతి వ్యుత్పత్తి) ఈ విద్య నామహర్షి సాధించెనని ఎఱిగి, నాటి దేశపాలకుడగు విశ్వామిత్రుడు "మీరు సాధించిన రామదేనువును (నందినీ = ఆ నందినీ విద్యను) నాకనుగ్రహింపుడని ప్రార్థించుటయు, వశిష్ఠుడు నిరాకరించుటయు. విశ్వామిత్రుడు క్రోధావేశమున యుద్ధమొనర్చి ఓడిపోవుట. "బిర్బలం క్షత్రియబలం, బ్రహ్మతేజో బలం బలం"- "నిజబలం క్షత్రియస్యాహుః బ్రాహ్మణో బలవత్తరః" యని విచారించి. రాజ్యత్యాగముజేసి, తాపై పరిశోధన ఆరంభించి. కొంత కాలమునకు "గాయత్రిని సాధించితిని విశ్వసించి. బ్రహ్మక్షత్రియ మొండుట కర్హతలేదని రెండుపర్యాయములు తిరస్కరింపబడి, మూడవ ప్రయత్నమును విజయమందిన, వశిష్ఠునిచే

పి.వి.ఆర్. రావు

బ్రహ్మర్షిగా తిపని అంగీకరింపబడినట్లు కథ గలదు. (ఈ విద్యనే సౌందర్య లహరీ స్తోత్రమున "సమయాచక్రశ"యని పేర్కొనియున్నారు).

(విశ్వామిత్రుడు మొదటి రెండు ప్రయత్నములలో సాధించిన విద్యలలో బలాతిబలలు. అప్రశస్తములుగాక పరలోక గాయత్రి విద్య (ప్రథమ భాగమున పేర్కొనబడిన హైమావతీ విద్య)

మిగతా నివ పేజీలో

రామరాజు సత్యలోకయాత్ర

(శివ పేజీ తరువాయి)

హిట్లర్ కనిపించాడు.

ప్రపంచాన్ని గడగడ లాడించిన అనియంత ఆ కౌంటర్ దగ్గర పిల్లివలె మీసాలు సవరించు కొంటూండడం ఆశ్చర్యంకల్గించినా రామరాజుభయంగా హిట్లరును "ఇంటర్వ్యూ' చేసాడు.

"నమస్తేసార్!-రామరాజు అన్నాడు. హిట్లర్ వెనుదిరిగి నవ్వాడు.

"అతని జీవితంలో మనసారానవ్వడం అదే తొలిసారికాబోలు"-అనుకున్నాడు రామరాజు.

"ఇక్కడ ఎలా ఉంది?"— హిట్లర్ పడవంలోని లోతులు కొలవాలని రామరాజు తదేకంగా చూస్తూ అడిగాడు.

"భగవంతుని శక్తిగురించి గ్రంథాలు పాదరీలు, ప్రజలు అతిగా కీర్తిస్తుంటే వాళ్ళని హేళన చేసేవాన్ని. కాని ఇవాళ భగవంతునిముందు నిలబడి ఏం చెప్పాలో అర్థం కావడంలేదు"—ఎటో చూస్తూ హిట్లర్ అన్నాడు.

తుపాకీ గుళ్ళమధ్య ప్రపంచపు గుండెను యిమిడ్చి దడదడ లాడించిన మనోనిబ్బరం గల హిట్లర్ అలా మీసం వయి మాట్లాడడం రామరాజుకు ఆశ్చర్యం కల్గించింది.

"అయినా భగవంతుడు దయామయుడు. న్యాయ ప్రియుడు మీవంటి వారివిషయంలో అపద్ధర్మాలుఅవుతుఎదు స్తారు."

హిట్లరు వంటి ప్రపంచ నియంతను ఊరడించే అవకాశం లభించినది కదా అనేగర్వంతో రామరాజుఅన్నాడు. కాని హిట్లర్ నిర్లక్ష్యంగా నవ్వాడు.

"పిచ్చివాడా! దయా-న్యాయం ఒక బోట్ ఉండవు న్యాయపద గామికి 'దయ' అనే ప్రశ్న ఉండదు. దయ గలవాడు న్యాయాన్ని అమలు జరుప లేడు-" అని కౌంటర్‌నుండి తపకాగ్దను తీసుకొని హిట్లర్ చరచర వెళ్ళి పోయాడు.

రామరాజు తన కౌంటర్ దగ్గరకు వెళ్ళి పదిన్నర కాలం నిలబడ్డాడు. కార్డు వచ్చింది. దానిమీద 102 అనే అంకె ఉంది. వెనక్కు తిప్పిచూశాడు వెనుక వైపున తెలుగులోను, సంస్కృతములోను, కొన్ని ప్రధాన సూచనలు ప్రచురింపబడి ఉన్నాయి.

సత్యలోకంలో కృష్ణుడు, ఏసు, వంటి వారు పరబ్రహ్మకు ప్రతినిధులు. అందుచే వైవారిని ఏ విధంగాను, ఎట్టి పరిస్థితులలోను, నిందించవలదు.

2. ఐదు మిత్రాదులకై వెదక వద్దు. కోటాను కోట్ల వైళ్ళ దూరం నుండి భారతి సంవత్సరాల వేగంతో వస్తునిరోజే మీకు ఆయా సంబంధ బాంధవ్యాలు గుర్తుండవు. వారికై అన వసరపుటాలోచనలు జేయవద్దు.

3. కాని ప్రపంచ చరిత్రను సువర్ణాక్షరాలలోనో, రుధిరాక్షరాలలోనో వింపిన వ్యక్తులను మాత్రం గుర్తింప గలుగుతారు. వారితో అనవసర విషయాలుప్రస్తావించకండి.

4. ఇక్కడి ఉద్యోగులకు లంచం యివ్వద్దు. ఇబ్బందిపెడ్డవద్దు. మీవంతుకై నిరీక్షించండి.

5. మీ ఆలోచనల ఫలితం వెంటనే కానవస్తుంది. కాన సదాలోచనలు చేయండి.

6. మీరు యే భావలో మాట్లాడినా యిక్కడి వారికి అర్థమవుతుంది. అలాగే అర్థమయే భావలోనే. ముఖ్యంగా మీ మాతృభావలోనేయిక్కడివారు మాట్లాడతారు.

7. సర్వాధికారాలు పరబ్రహ్మవి. ఆయన నిర్దయమే. తుదినిర్దయమే.

రామరాజు అది చదువుకుంటూ హిందూ కార్యాలయానికి చేరుకున్నాడు. "ఎందరో ఉన్నారు. వారిలో కొందరు తనకు బంధువులు, మిత్రులు, శత్రువులు, ఉంటారు. కాని ఆ మనుష్యుల గుర్తు తెలియడం లేదు. ఆ స్మృతులే లేవు. ఎంతవింత!" అని రకరకాలుగాఆలోచించుకుంటున్న రామరాజుకు "నీవు... అంటే... 102 రావాలి"-అని అధికారికంగా వినిపించింది.

(మిగతా వచ్చేవారం)

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ

అటవీ ఉత్పత్తి

అమ్మకం

అటవీ మండలము కాగజ్‌నగర్‌కు చెందిన కలపకోపుల ఉత్పన్నము అటవీ విభాగాధికారి కాగజ్‌నగర్‌గారిచే గాని లేక వారి అధికారములు పొందిన యితర అధికారులచే బహిరంగమైన వేలములో తేది 8 మరియు 9 డిసెంబర్ 1976 ఉదయము 11 గంటలకు మంచిర్యాల వేల విక్రయశాలలో వేలములో విక్రయింపబడును. సవిస్తార వేల విక్రయ వివరములు అటవీ విభాగాధికారి కాగజ్‌నగర్ గారిచే సంగ్రహింపబడును.

ఎ. సత్యనారాయణరావు,
అటవీ విభాగాధికారి,
కాగజ్‌నగర్.

APR-1902/Advt./76

అమృత విద్య

(శివ పేజీ తరువాయి)

యున్నవి గాన సృష్టికి ప్రతిసృష్టి యొనర్చి ఆపర సృష్టికర్తయని పేర్కొనినాడు. ఈయన అంతరిక్షయాన విద్యయందునుపవీణుడనుటకు "త్రిశంకు స్వర్గము" (Three Coned Rocket) మూడు శంఖాకార యంత్రభాగములు గల్గిన ఆకాశయాన సాధనము- ప్రభూతము, అణువిజ్ఞాన గాఢ ముగ నను ఈయన నిష్ణాతుడైనట్లు శ్రీరామున కాయనసేర్చినశాస్త్రాంశ విద్యలుప్రమాణములు గాననే ఈయన ఉత్తమ గురువుగా భావింపబడియున్నాడు.)

ఈ విశ్వ గా య త్రి విద్యకు- హృదయ కుహరములు నిండుగా గలిగి పీల్చి (పూరకక్రియ) నూరు అక్షరము లున్నంచు సంతకాలము నిల్పియుంచి (కుంభకము) నెమ్మదిగా విడుచుట (రేచకము) సాధన జేయుటద్వారా ఆయుర్వృద్ధి గల్గించుకొను ప్రతీక మార్గము (అభ్యాసము)గన శాకరీ గాయత్రియని పేరుగల్గెను. శత (పెహ స్రాదిక సంఖ్యోన లక్షణయా) వర్ష జీవత్వ సాధనే/అక్షర (అవినాశ- అక్షయ) స్థానే స్థాపనయా లక్ష్యతే ఇతి యా సాధనా (అభ్యాసః) సా విద్యా శాకరీ విద్యా ఇతి వా తదుత్పత్తిః)-

ఈ విద్య శారీరక శాస్త్రతత్వ సాధన లక్ష్యమగు సులభ ప్రక్రియ. శరీరమున మన్న ప్రాణశక్తి [చైతన్య శక్తి] ఆహార-జల-వాయు-సూర్య [తేజ] శక్తులకు సంబంధించి. వీర్య-బల-ఇంద్రియ శక్తులవలన గల్గిన సమష్టి జీవశక్తియొక్క రక్షణపై ఆధారపడి యున్నది. ఉత్పత్తి-స్థితి-రక్షణ-పోషణల కవసరమగు పీ జీవ శక్తి రూపమనే ఆరోగ్యము-ఆయుర్దాయమని వ్యవహరింతుము. చైతన్య లక్షణముగల ప్రాణులకే ఆయుర్దాయ రక్షణ అత్యంతా వశ్యకము. ఈరక్షణ సాధారణ జీవుల యందున్న ప్రాణశక్తి-సూర్య [వాతావరణ-వృక్ష-జల-వాయు శక్తుల సమూహ సహితముగా] ఉత్పన్నమగు పోషక పదార్థ శక్తి వలన గల్గును.

జీవ-చైతన్య-అగ్ని వాతావరణ-జల-వృక్ష-జంతుజ ఆహార జీర్ణక్రియా పవన-పాచన-శక్తులవలన గల్గిన ప్రాణశక్తి-వయః పరిపాకము వలన, క్రిమి కీటకాదుల వలన గల్గు రోగాదుల వలన మృతికి లోనగును.

"ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్" అను అలి యుక్తోక్తి వలన ప్రోజులప్పియ సూర్యోత్పన్నమగు ప్రాణశక్తి వలన జీవించగల్గుచున్నవని చెప్పును. "అదిత్యాజ్జాయతే వృష్టిః, వృష్టేరన్నం, తతః ప్రజా"యని వేదమీ యంశమును విశదీకరింపగా.

"అను మాహుః పరం మృత్యుం,
పవమానంతు మధ్యమః,
అగ్నిరేవా పమో మృత్యుః,
తంద్రమాచతురుచ్యతే"

యను శ్లోకము సూర్య-చంద్ర-అగ్ని-వాయు శక్తులే మృత్యు కారణములని తెలుపుచున్నది.

సూర్యుని నుండి ఉత్పన్నమగు ప్రాణ [ధారణ] శక్తి, జీవ ప్రాణశక్తి కాధారమని చూపు మంత్రమొకటి ఉదాహరింతుము.

శ్లో॥ రక్తాంభోరుహ పోతోల్ల సదరుణ
పరోశాది రూపా కరాఢ్యః
పాశం కోదండ ఇక్షూద్భవ మపిగణ
మప్యంకుశం పంచ బాణాన్
బిభ్రాణా స్మృక్క పాశైలం త్రినయన
విలసత్పీన వక్షోరుహాఢ్యాం
దేవీ బాలార్క వర్ణాభవతు సుఖకరీ
ప్రాణశక్తిః పరస్నః

"అను దీశే పునరస్మాను వతః పునః ప్రాణ మహ నోదేహి భోగ్య ద్యేపు సూర్య మచ్చరంత మను దీశే మృతయానః స్వస్తి అమృతంవైప్రాణా అమృత మాపః"

సూర్యునినుండి వచ్చు సప్తకిరణములు భూమి నాక్రమించుటయు, ప్రాణధారణ రక్షణలలో సూర్యుని ప్రాధాన్యతయు, అపారమగుననే వేదములో సూర్యనారాధన-అవశ్యకమని నిరూపింపబడి యుండుటయును, సంధ్యా వందనమునందును "అమృతయోనే సూర్యేశ్య జ్యోతిషి జుహోమి స్వాహా" యని పల్కుటయు- గాయత్రీ మంత్రమున సూర్యుడు ప్రధాన దేవతగా రూపింపబడి. సూర్యారాధన ప్రాధాన్యత వివరింపబడి యుండుటయు. నెల్లరెరిగినదే.

[వర్ణ విశ్లేషణ పట్టికవలన మనమెరిగిన] సప్తవర్ణ కిరణములేగాక, అదునిక వైద్య వైజ్ఞానిక శాస్త్ర పరిశోధనల ననుసరించి- అపూర్వ చికిత్సా ప్రక్రియలను సాధించు అగోచర కిరణములు- మరికొన్ని గలవు గదా! అవి ప్రాణశక్తి నభివృద్ధి జేయుటకు తోడ్పడు నవియు [ఆ కిరణములు నూటిగా మానవశరీరముల కలత్వములు గాన] బ్రహ్మముహూర్త సమయమున- ఉదయ సంధ్యలందు- జలములపై ప్రసరించిన ఆ అగోచర కిరణముల ద్వారా- జలములందు కరిగియున్న అయా వాయువుల పారమును, జీర్ణించుకొని, ప్రాణధారణ పోషణ రక్షణల కవసరమగు "రుక్ ద్రవతీతి రుద్రః" అను శబ్దోత్పత్తి ననుసరించి రోగనాశకుడగు రుద్రుడేప్రాణరక్షణ కర్తయగు నాదిత్యుడగును. సూర్యు విశంచెత్తిన్నుడు రుద్రుడవిగాని, రుద్రుని కంటేబిన్నుడు సూర్యుడనిగాని తలంపనినేలేదు. వేదమంత్ర మిట్లనుము:- సంకర్షణమూర్తి స్వరూపోయో సావాదిత్యః పరమ పురుష స్స ఏవ రుద్రో భవతి"- అల్లోర్యుడు భిన్నులుగా దలంచినను అనంతకోటి విశ్వ సృష్టికర్తయగు రుద్రునిలో భాగ మాదిత్యుడని పేరొక మంత్ర భాగముదా హరింతును.

శ్లో॥ బ్రహ్మాండ వ్యాప్తదేహా భసిత్ హిమరుచో భాసమానా భుజంగే
కంఠేకాలో కపర్దా కలిత శశకలా చంద్ర కోదండ హస్తా
త్యక్షః రుద్రాక్ష మాలా సులలిత వపుష శ్చాంబవా మూర్తి భేదా
రుద్రా శ్రీరుద్ర సూక్త ప్రకటితవిభవా నంః ప్రయచ్ఛంతు సౌఖ్యమ్.

అరుద్రుడే [అదిత్యుడే] రోగనాశకుడు[మృత్యుంజయుడు] గానసూర్యుని నుండి మనకేది ఎలయునని కొరుకొందమో, సూర్యునెల్లు ప్రార్థింతుమో చూపుటను సంధ్యావందన మంత్రముల నొక్కపరి తలకింతుము-

"ఆదిత్యో వై తేజః ఓజోబలం యశ్శక్రిః
శ్రోత్ర మాత్మామనో
మన్యుర్మను ర్మృత్యుస్సో మిత్రో
వాయు రాకాశః ప్రాణో
లోకపాలః...తత్పత్యమన్న మమృతో
జీవో విశ్వాః కలమః
స్వయంభుః బ్రహ్మైత దమృత ఏష
పురుషః ఏషభూతానా మధి కథః-"
తచ్ఛక్రేవహితం పురస్తాచ్ఛుక్ర
ముచ్చరత్
పశ్యేమ శరదశ్శతం జీవేమ శరద
శ్శతం
శృణుయామశరదశ్శతం ప్రబ్రవామ
శరదశ్శతం-
అదీనాఃస్యామ శరదశ్శతం
భూయశ్చ శరదశ్శతాత్

పై వివరణవలన ప్రాణధారణ రక్షణలలో సూర్యుని ప్రాధాన్యత నిరూపించుకొనగల్గినను, రుద్రుడు[సూర్యుని కంటే భిన్నునిగా] ఏల ప్రస్తావింపబడెనో గమనించుటకు పూర్వముసూర్యరుద్రుల కమృతవిద్యతో సంబంధము నిర్ణయించుటకు పూర్వము-అమృతవిద్య గలదా యను సందేహము దాపుకొనుట వసరము.

ప్రాణాయామ యోగాభ్యాసనాదికములు, సూర్యనమస్కారాది ప్రక్రియలు శరీరపటుత్వముగల్గించునేగానిమృత్యువు నుండి తప్పింపనేరవుగదా. "కుండలినీ శక్తిసాధన" సహాయమున మృత్యుంజయము సాధింపవచ్చునని గ్రంథగత సాక్ష్యము తప్ప ప్రత్యక్ష ప్రమాణము లేదుగదా యను ప్రశ్నలేక స్వభావసిద్ధముగా సత్పన్నములగును. మృత్యుంజయము సాధ్యమా యను ప్రధాన ప్రశ్న కాదువికులకీ వరకు సమాధానము

(మిగతా 6వ పేజీలో)

(శివ పేజీ తరువాయి)

ఆయుర్వేదములో శస్త్ర చికిత్స

తువుల శరీర శల్యములు, మత్తు, పిచ్చి, అవివేకము, ఉద్రేకము మొదలగు వాటిని గలిగించు ఉమ్మెంత మున్నగు చెట్ల యొక్క పత్తులు, పాదులు లేదా బూడిదలు, తక్కువ వేగమును గలిగి యోలస్యముగా మవ ద్రంతచెడి గొరి పాషాణము, పైల తుత్తము మొదలగు విషములను గలిపి చేసిన యొక పదార్థమనే గరమనిమెడి కృత్రిమ విషముగా వ్యవహరింతుము. "రాముడికు వస్తి రావణునకు వస్తి" అని పలుకు గోరుముడి పిల్లియొక్క వాటముగల వైద్య శాస్త్రములట్టి యౌషధముల సిద్ధముజేసి తమవద్ద నుంచుకొనెదరు. ధనాశతో విక్రయింతురు. పేకాటల కేంద్రములు, వారకాంతా విలాసములు మొదలగుచోట్లనేగు కామాతురులీ యౌషధముల నేకరించుకొని తమ యభిలాషము గలవారిని వశపరచుకొనుటకు ప్రయోగింతురు. ఇవి మాత్రలుగానో పొడిగానో విక్రయింపబడును. గ్రహించువారికి తెలియకుండునట్లుగా నాహార పదార్థములతోడనో పానీయపు (శర్బత్) గుళికలలోనో, పాన్‌పరములలో (మద్యము- సారాయము- బ్రాంది- టీ- కాఫీ మున్నగు వాటితో) గలిపివేయుచ్చి తినుపించుట లేదా త్రాగించుట పూర్వకాలము నుండియూగలదు. కడుపు శరీరమును గాల్చి బూడిదజేసి మద్యములో గలిపి శుక్రాచార్యులకు రాక్షసులు త్రాగించిరట.

"ఈ గరము శరీరములోజేరి పెక్కు కారిక వికారముల గలిగించుటయే గాక మానసిక వికారములకు దారి తీయుటచే క్రమముగా ఇచ్చిన వారి పైననో, ఇప్పించినవారిపైననో కామోద్రేకము గలుగుటయు, మతి చలించుట, కాలుసేతులు నిలువకుండుట, వీర్యము స్థంభించుట, ఏర్యనష్టము గలుగుట, ఓపిక నశించుటయు సంభవించును. వివేకులును నా గర ప్రభావమున శుభింప నిచ్చిన వ్యక్తికో, ఇప్పించిన వానికో వశుడగును. ఇక చర ప్రయోగానంతరము దశలవారీగా నైనను దాని రకమును బట్టియు, తీవ్రతను బట్టియు, శరీరమున దానివ్యాప్తిని బట్టియు శుభించినవానికి శరీరమున తెలుపురంగు (పాండు) కృశత్వము (క్షయ) అగ్ని మాంద్యము, దగ్గు, దమ్ము, జ్వరము, ఒడలునొప్పులు, నిద్రాలేమి, మందబుద్ధి, స్వప్రయత్నము, విచేతనమును నశించుట, కడుపుబ్బుట ప్రేగులరిచుట, ప్రేనుపులు వచ్చుట, వాంతి యగుట లేదులగుట, దీనమైన మాట, ఆలస్యము, వాపు మొదలగు లక్షణములు గలిగి చివరకు క్షయాది దీర్ఘరోగములు జ్వరాది తీవ్ర రోగముల ముల లక్షణముల గలుగ జేయును, కుక్క, నక్క, పిల్లి, ముంగిస నక్కలము కోతి వికారముగల స్త్రీ, వారిచేత లాగిపుట, కరవబడుట, చెట్లు,చెరువులునిండినట్లును,తనశరీరము లోగబడినట్లు. భాగములెండి యూడి పోయినట్లు నలుపెక్కినట్లు కలలయందు గాంచుట సంభవించి చివరకు గరప్రభావమున మరణముగూడా సంభవించునని కాగ్వటాచార్యులు మున్నుగా నాయుర్వేదాచార్యులు భాగగు వివరించినారు.

కావున రాజులు, మహాత్ములు, పండితులు, శాస్త్రజ్ఞులు పై విషయముల దెలసిన లోకులును తమకు దెలియని వారి గృహములకును దుష్ట స్వభావము గల వారి గృహములకును నేగరు. ఏగినను వారి కొరకై చేసియిచ్చిన పదార్థములను, అన్న పానములను స్వీకరించి భుజింపరు. ఆ పదార్థములలో నేరైన గర విశేషము జేర్చబడిన యెడల నది వారి నద్దుపికి, దైవ చింతకు, పాండిత్యమునకు, తెలివి-జీవితములకును హాని కలుగునని శంకింతురు. కృత్రిమమైన ప్రేమయో, బళ్ళర్యాదుల గౌరవచ్చిన ప్రేమయోగాక తమ పై సహజమైన ప్రేమ గలిగి పరోక్షమునగూడా తమ మేలునే గోరు సేవకులను, మిత్రులను గలిగి యుందురు. వారిడిన యన్న పానాదులను వారిచేతనే చేయించుకొని స్వీకరించి భుజించెదరు. అట్లే సర్వదా తమ మేలునే కోరు వైద్య సేవకులనే తమవద్ద నుంచుకొనెదరు. ఆ వైద్యుడు తన నాశ్రయించిన వానికెవరైన గర మిచ్చిన దానిని గుర్తించి తొలగించును. అట్టి వైద్యుడుగానిచో శత్రు ప్రేరణచే నమ్మినవానికే గరములిచ్చి చెడగొట్టును.

నాథర్వ కేవలము భగవచ్ఛింతనే కలిగి యున్నారు, సన్యాసియగునేమో, పరస్త్రీ లోలుడై యున్నాడు సన్నే మరుసేమోయని. శంకించు స్త్రీయు, పరపురుష వాంఛగల స్త్రీయు పుట్టింటివై ప్రేమగల స్త్రియు, వారికి తన సహాయము చేయదలచిన స్త్రీయు. తన కార్యమున కెదురు లేకుండుటకై శత్రుకు గరమును నిచ్చి తినిపించును. ఇట్టి పురుషులను నిత్యే జీవితములో జెడగొట్టు కొందురు. ఇట్టి యనుభవము కలవారు నాడు-నేడు ననేకులున్నారు. ఇది గురుమంత్రమువలె చాలా రహస్యముగా వలామణియై వాయువువలె సర్వలోకమును పట్టివైచినది. భారతీయులలో గరము-చేతబడులలో దీని చేనైనను అనుభవము లేదా దృష్టాంతమును పొందని వారొకరైనను లేరన వచ్చును.

గరము విషపూరిత మగుటచే ఆహార కోశములోని యే జీర్ణరసము తోను జీర్ణముగాదు. మనము ముక్కలుగా నమలి మ్రింగినను కడుపులో జేరగనే ఒకదగ్గరకు విగునుకొని పోవు స్వభావము గలది. మాత్రల రూపమున్నైనచో చిన్న ప్రేవు, కడుపు మొదలగు నాహార కోశభాగముల కంటుకొనును.

క్రమముగా విష ప్రభావముచే నాయవయవ భాగమును చెరచి పుచ్చి పుండగునట్లుజేయును. ఒకవేళ విస్పిగా నున్న క్రిమిక(ఎపెండిక్స్)లోచేరును. ఇట్లు కొన్ని రోజులనుండి- సంవత్సరముల వరకు నా యోషధులతో గూడిన గరము ఎపెండిక్స్‌లో జీర్ణము గాకుండి గోడలోనికి చేర్లవలె భాగములలో దొచ్చుకొనిపోయి యాహార కోశము వరకును శోషింపజేయును. పునముగా మారి యే ద్రవమున గరుగనిదియు, సామాన్యోష్ణమునకు గాలివిడియునగు విషపు ముద్దగా మారును. దానియొక్క ఎట్టుచేతను విషముచేతను గలిగిన శాడ్యము రక్తాదులద్వారా శరీరమంతటకు వ్యాపించును. క్రమముగా పూర్వోక్త లక్షణములన్నియు గలుగును. గర ప్రభావము సూచన ప్రాయముగా బయటబడగానే వైద్యులవద్దకు జేరెదము. అలోపతి వైద్యుడు కడుపులో పుండైనదనియు, విరుద్ధాహారము కారణమనియు శస్త్ర చికిత్స జేసి యాగరమునుతొలగించిలేదా అంతవరకా చెడిన యాహార కోశమును తొలగించియు చికిత్స జేయును. ఆయుర్వేద వైద్యుడైనచో నిది గరమని గుర్తించి ప్రత్యేకముగా నిర్ణయింపబడిన గర విరేచనముల చేతనో శస్త్ర చికిత్స ద్వారానో దానిని తొలగించును. కాని మనన, విరేచన, శస్త్ర చికిత్సాదులతో గరోపద్రవములు మానవు. శరీరమున దారిన గర విషము తొలగవలెను. అలోపతి వైద్యుడాయ ఉపద్రవముల దొలగించుటకు ప్రత్యేక వైద్య చికిత్సల జేయును. ఆయుర్వేద వైద్యుడీగరోపద్రవముల శమింపజేయు పలప్పుతము, కళ్యాణ మృతము, స్వర్ణము, రసయోగములు మున్నగు ధాతు నిర్మితములైన రసములను లేదా చిత్రమూలము, తరివేవ మున్నగు గరహర వృక్ష ద్రవ్యములచే తయారుచేయబడిన కషాయాదుల వాడును. శారీరక వాచిక మానసికోప ద్రవములను నన్నింటిని తొలగింపజేయును.

ఈ గరమయొక్క ప్రభావముచాలా విచిత్రమైనది. శరీరము నందలి భాగములలోనికి దీని చేర్లను వ్యాపింపజేయును. దీని ప్రభావముచేత మరణించినవాని శరీరము దహింపబడి యవయవములు మంటలలో బూడిదమైనను పిది మాడిన మద్దివలె మిగులును. గడ్డపారకు సందివ్వదు. గన్ను దెబ్బకు సాహస్యముగా బగలదు. ఈ గరమును నూనెలో గలిపి తల కంటించుట ద్వారా వశపరచుకొనుట పిచ్చి లేపుటయు గలదు. మెదడు కంటుటచే పిచ్చికుక్కయైన వ్యక్తి దాగుపడుట చాలా కష్టము.

కావున గరమునుండి దూరముండుట మన ప్రధాన కర్తవ్యము. అగువించిన బట్టి దుకాణములలో నెల్లమెడ బుడములు గొని తిను పద్ధతిని పూటకూటి-క్లబ్ భోజన పద్ధతిని తగ్గించుకొని తమ యింట తాడు లేదా తమవారు చేసిన వంటకముల భుజించుటచే నీ గరోపద్రవమునుండియేగాక జీర్ణకోశమునకు సంబంధించిన యున్ని రోగములు మండి బయటబడ వచ్చును. నాచే వ్రాయబడిన ఈ వ్యాసము లోక క్షేమముకై సర్వజన శ్రేయస్సునకై వివరింపబడినదని మనవి చేయబడుచున్నది.

చర్మవ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లస్పష్టము, పవుసుకత్తువు, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. పరిణామము (బుర్ద), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా, రండి.

డా॥ దేవర, ఫోన్ 551,
మార్కెట్ గుడి వద్ద, తెనాలి.
జంక్షన్: 9-డి, శివాలీ స్ట్రీట్, మద్రాసు-17.

Phone:- 62986



AGRUTI
ROLLING SHUTTERS
1-7-152/2, BANARAM, HYD-48

ఇదిగో

బాధా నివారిణి అదనపు శక్తిగలది
ఎక్కువ చురుకయినది
చాల సురక్షితమయినది
ప్లస్‌ప్రిన్

PLUSPRIN

చాల చురుగ్గా పనిచేస్తుంది!

తలనొప్పి, పిప్పునొప్పి, శరీరపునొప్పులు, పంటినొప్పి, కండరాలనొప్పి, జలుబు, జ్వరము నుంచి నివారణకు ఒక విశ్వచాలు సురక్షితంగా మంచి నివారణ

వైగా
ప్లస్‌ప్రిన్ సురక్షితము,
దీనివలన మత్తుగాఉండదు, వెనుకకు పడుకు పక్షపాతంలేదు, ఆకలిమందగించదు
ఎంతయినా
ప్లస్‌ప్రిన్ అనేది ఆస్ప్రిన్ కాదుగా

PLUSPRIN త్వర నివారణకు 'ప్లస్' శక్తిగలది

JAISON

మీ పిల్లలకి కాల్షియం శాండోజ్ ఎందుకు ఇవ్వాలి?



32 గట్టి పళ్లకోసం.
పటిష్టమైన ఎముకల కోసం!

కాల్షియం శాండోజ్—స్విట్జర్‌లాండ్‌లోని శాండోజ్ వారిచే రూపొందించబడిన ప్రపంచంలోని అత్యుత్తమమైన కాల్షియం.

పిల్లల యొక్క పళ్ళు, ఎముకలూ పెరిగటానికి పెద్దలకన్న రెట్టింపు కాల్షియం కావాలి. అందుకే పిల్లలకు రోజుకు కమ్మని, రాస్‌బెరీ రుచిగల కాల్షియం-శాండోజ్ 4-8 బిళ్ళలు యివే చాలు. పళ్ళు గట్టిపడి ఎముకలు పటిష్టమవుతాయి. దానితోబాటు వాళ్ళకు విటమిన్ సి, డి, బి12 కూడా అందుతుంది.

పెరుగుదలకు కాల్షియం
కాల్షియం తీసుకున్న పిల్లలు, కాల్షియం తీసుకోని వారికన్న 4 నెలలలో చాలా ఎక్కువగా ఎదిగారని శాస్త్రీయ పరిశోధన రుజువు చేసింది.

SANDOZ

కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి

CAC5/14 Tel

"విశ్వనాథ!"

గంగకెక్కడి మరణము! కల్పవృక్ష
మునకు వాపెక్కడిది! భానుమూర్తి ప్రళయ
కలదె మృత్యువు! అక్షరకావ్యదీప
విశ్వమూర్తికి చావున్నె విశ్వనాథ!

కాళిదాస కవీంద్ర కమనీయ రూపమ్ము
కలనైన గాంచక గాయపడితి
నన్నయ్య నొక్కక్షణమైన జూడలే
దను విదారమున వాయసపడితి

తిక్కనగారితో నొక్క మాటైనను
పలుకలేదని లోన బాధపడితి
అల్లసాని కవీశు నలనాటి నతలోన
కలసికొనగలేక కలతపడితి

కాని తునారు వారె నాకనులముందు
విశ్వనాథ! నీ రూపాన వెలసి దివ్య
లలితకవితల నొక్కటో నొక్కటోయు
చుండగా గుండెపొంగె - రన్యుండనయితి.

ఈనాటి రాకెట్టు లానాటి బాణాలు
నీవద్య వేగాన నిలిచిపోవ
మల్లికా సుందర సుకరంద వాహిమల్
కవదీయకవితలో పరుగులెత్త

స్వర్గాదిపతిచేతి వజ్రాయుధము నీకు
నన్నిధి పరివర్య సల్పుచుంత
శాస్త్రయోధులు భిన్న శస్త్రాస్త్రముల బూని
నీ కనుశాదల నీరసుంత

కారణమేమి? తెలిసె నీ కణమె- కవిత
యనెడు విశ్వనికంతటి కదివతివని
లేకయున్నచో శారదాలీలలన్ని
విశ్వనాథ! నీ ముఖమున వెడలుటెట్లు?

శ్రావ్యములై రసాయుతవరవ్యములై కవదీయ ప్రక్రియల్
నవ్వులలోన నవ్వులను నవ్వులపువ్వులదేల్చు నీ మహా
కావ్యగతార్థముల్ జలదిగర్వరతవిల రత్నకాంతులై
దివ్యవునీత మార్గమును తెల్లమొనర్చుగదా మహాకవీ!

నూటిమాటల తూటెలన్ పోటుపొడుచు
గుణముపీదని కొందలు గొణుగుచుంద్రు
కమ్మగా పల్కి వెన్క విషమ్ము జిమ్ము
వారికన్న నీ మాటలే బాగుబాగు

అక్షరమునకు లక్షయన్నట్టిమాట
విన్నవారమెకాని మా కన్నులార
కాంతలేదు రామాయణ కల్పవృక్ష
మక్షరాల సంపాదించె లక్షదనము

ఇమ్మహిని నీవె జ్ఞానసీతమ్ము! విశ్వ
నాథ సత్యనారాయణ! నవయుగమ్ము
నీదు పేరున మునుముందు నెగడునట్టి
మహితశక్తివీది ఇది! నమశ్శతమ్ము!

విమ్మదలవగా ఓకవి! కన్నులందు
అశ్రుగంగలు పొంగెత్తి - అంతరంగ
పేటలో దివ్యదీపాలకోటి వెలిగె
అశ్రుదీపాల శోహార్లు అందుకొమ్ము.

—తిరుమల శ్రీనివాసాచార్యులు

రామరాజు సత్యలోకయాత్ర

(మిగతా వచ్చేవారం)

ఆంధ్రభూమి వినోదవార్షికోత్సవ సంచిక
ఆదివారం, 28-11-1976

జ్ఞానోదయం

"వంద్రోదోదాని కేవైనా సంబంధము చూడు విన్నీ!" అంది - సత్యవతమ్మ - యింటికొచ్చిన చుట్టం విన్నితో.

పాపం-అవిడ యింటికొచ్చిన ప్రతి వాళ్ళతోనూ చెబుతూనే ఉంటుందీమాట అయినా ఎక్కడా కుదరడంలేదు.

"పిల్ల బి. ఏ. చదివింది. మరీ మన తమ్మాల్లో కట్నాలు పెరిగిపోయాయి. వెనకాస్థి లేకపోయిన దీన్ని పోషించ గలిగే ఉద్యోగస్థుడయితే చాలు!" అంది మళ్ళీ దీనంగా! సత్యవతమ్మ - తన బిడ్డ గురించి తను కోరుకున్నది చాలా కనీస కోర్కె అన్నమాట ప్రతిధ్వనింపజేస్తూ!

"మాఊరి దగ్గర్లోనే ఒక సంబంధం ఉంది. అబ్బాయి మెకానిక్‌గా పనిచేస్తున్నాడట! క్రిస్రాయి జబర్దస్తీగా బాగానే ఉంటాడు!" చుట్టం విన్ని మాట పూర్తి కాకముందే సత్యవతమ్మ ఆశగా ప్రశ్నలుచేసింది.

"జీతం ఎంత? ఏఆస్తీసులో? అక్క చెల్లెళ్ళున్నారా? అమ్మ నాన్న ఉన్నారా? అన్నదమ్మ లెంతమంది?"

"జీతం అయిదారొంద లుంటాయను కుంటా! మన చిన్నోడికి తెలుసు. నా కంతగా వివరాలు తెలియవు! మరి!" అంది చుట్టం విన్నీ.

సత్యవతమ్మ నీరు కారిపోయింది. అయిదారొందలు జీతగాడు తనకల్లుడవు తాడా - అంతకట్నం ఎక్కడ లేవాలి! అయినా బయటపడి చురకనవడం ఆమె కలవాటు లేదు.

"అక్కడోళ్ళదు నమ్మలేం విన్నీ-అటువైపుకి పిల్లనిస్తే ఏమో బాబు-అక్కడి మాటె అర్థం కాదు!" అంది నిర్భరంగా! సత్యవతమ్మ.

"ఇది బాగుంది. అక్కడున్న కమ్మరంకా యిక్కడున్నంత మన అంవాల్లు మన తీరు మారుతుందేవిటి!" అంది-తనూ! అక్కడే ఉంటుంది కనుక చెప్పుతుందా అన్నట్లు - అక్కసుగా-చుట్టం విన్నీ!

"అవునులే. చిన్నోడి నడిగిచూడు. మంచిదనుంటే చూద్దాం!" అంది గిడుసుగా సత్యవతమ్మ.

సత్యవతమ్మకు - కూతుళ్ళు మొదలు కొడుకులు చివర అటు మూడు, యిటు మూడు పుట్టారు. అతదువాత ఎనుపు వ్యాపారం చేసే చౌదరి సత్యవతమ్మకు వసువురాత లేకుండా చేసాడు. ఉన్న దేవిదో ఊడ్చిపెట్టి పెద్దమ్మాయికి పదివేల కట్నం. పదివేలు లాంఛనాలతో పెళ్ళి చేసింది. పోతే రెండోదానికి ఉన్న ఎకరం అమ్మి కట్నం యిచ్చి వంటిమీదున్న నగలన్నీ అమ్మి పెళ్ళి చేసింది. మిగిలింది యిద్దు - నలుగురు పిల్లలు! - తనూ! ఒక పక్క వాటా 100 రూ. కిచ్చి రెండు గేదెల పాడి అమ్మి సంసారంగడుపుతూంది. ఊళ్ళోనే కాలేజి ఉండడం. మగపిల్లలు ముగ్గురు

రాజీవ

యింకా హైస్కూళ్ళలోనే చదవడంవల్ల మూడో కూతురు కామాక్షిని కాలేజీకి పంపి బి. ఏ. చదివించింది. చదివించడం అయితే - చదివింది కనుక చదివించింది. కాని సత్యవతమ్మకు ప్రాణం గుటగుటమంటూనే ఉంది. బి ఏ. దానికి కనీసం బి. ఏ. వాళ్ళైనా రావాలంటే ఎంతవెల కట్టాలోనని భయపడుతూంది. అందుకే కామాక్షి హైస్కూలు చదువు ముగించి కాలేజీలో అడుగుపెట్టినప్పట్నుండి సంబంధాలు చూస్తూనే ఉంది సత్యవతమ్మ. ఎప్పుడుదొరికితే అప్పుడు తక్కువ పిల్ల చదువాపి మూడుముళ్ళు వేసి పంపేద్దామని ప్రయత్నించింది. కాని ఏళ్ళు మెట్రిక్కాయిగాని సంబంధం గట్టెర్కలేదు.

"పిల్లవాడి పేరు వెంకట్రావు. మెకానిక్‌గా పని చేస్తున్నాడు. 'నెలకు అరు వందల జీతం. అప్పులు పెద్దగా ఏమీలేవు. కాని సంస్కారం ఉన్న కుటుంబం. పిల్లవాడికి ఒక తమ్ముడు. యిద్దరు చెల్లెళ్ళు ఉన్నారు. కట్నాలు యిచ్చి పుచ్చుకునే నిద్దాంతం లేదు. నచ్చితే పిల్లను చూపించి ముహూర్తాలు నిర్ణయించుకోవచ్చు." చుట్టం విన్నీ సత్యవతమ్మకు ఉత్తరం రాసింది. సత్యవతమ్మ పంతోషంతో కామాక్షిని కావలించుకొని బావుందమని ఏడ్చింది. "పీ అదృష్టం వండిందే కామా!" అంది! "600 రూ. జీతం అంటే మాటలా!" అని మురిసిపోయింది. ఏ 60 వేలు పోనీనా దొరకదు, అని పెద్ద పెన్నిధి దొరికినట్లుగా సంబరపడింది.

ఇక కామాక్షి బంగారు కలల్లో తేలి పోయింది.

"మేమక్కడికి మళ్ళీ రావడం అవసరం, పిల్లను చూసుకోవడానికి వస్తే నచ్చితే ఓ నిదిరోజుల్లోనే ముహూర్తం పెట్టేయొచ్చు. మళ్ళీమళ్ళీ అంటే దూరాభారం! ప్రయాణం అలసట - ఖర్చు - పెంటనే వారిని లేమనుండి!" అని రాసిందికుణం అలస్యమయినా గడ్డవాముని తన్నుకుదోయినట్లు పిల్లవాడిని ఎవరు పాట పెంచి కొనేస్తారోనని భయపడుతూ సత్యవతమ్మ!

ఒక వారానికే పెళ్ళికొడుకుముఖ్యమైన పెద్దలతో వచ్చారు. పిల్లవాడంటికి నచ్చాడు. సత్యవతమ్మ 'పెళ్ళిపెళ్ళే' లని తొందరపడి వారంలోనే లగ్నాలు పెట్టించింది. పెళ్ళి కొడుకు మెకానిక్ అని పెట్టి - ఎరవాలేదంటే లగ్న పత్రికలో 600 రూ. జీతం అని కూడా పత్రికలో వ్రాయించాలని ఉబలాట పడింది. ఉడతా భక్తి అన్నట్లు పెళ్ళికొడుకు వెంకట్రావు పెద్దలతో "ఉద్యోగం విషయములో ఏతగాదా వద్దు!' వారికి లోపెట్టు చేయనివ్వండి. రేపు నా చెల్లెళ్ళికుకూడా నేనే చేయాలి!" అనడంతో సత్యవతమ్మ ఇల్లు కుదువపెట్టి రెండు వేలు తెచ్చి 1500 రూ. మాత్రమే ఇచ్చి

(మిగతా 4వ పేజీలో)

పురుషార్థులు

మానవజాతిలో అసలు
రెండే రెండు రకాలు

గతాన్ని గూర్చివగచే
భూతావేశపరులు

రేపటి ఉజ్జ్వలనకై
రెక్కల నాడించునరులు

చిరిగిన చరిత్రపుటలు
తిరుగవేయుగతవాదులు

భావి వెలుగు చూడలేక
వాలిపోవు దివాంధులు

తమ ఉజ్జ్వల భవిష్యతుకు
తామే నిర్మాతలమని

రూపకల్పనే అదృష్టం
సాఫల్యమే దృష్టాంతం

మానవ శ్రేయస్సుగోరి
మనుచుందురు ఆరాధనగా

పునోగమించు నరులే
పురుషార్థులు, చరిత్రార్థులు

— వెల్దుర్తి మాణిక్యరావు

రామరాజు

సత్యలోక యాత్ర

[గతవారం తరువాయి]

రామరాజు చకచకా గేటులోంచి భవనంలోకి ప్రవేశించాడు. విశాలమయిన హాలులో బాడవయిన డ్రాయింగ్ టేబుల్ ఉంది. డ్రాయింగుచుట్టూ కుర్చీలలో శ్రీ కృష్ణుడు, ఏసు, అల్లావంటి దేవప్రతినిధులు కూర్చుని పెద్దపెద్ద (పైప్సు) తిరిగి నెడ్తున్నారు. అందరికన్నా ఎత్తయిన కుర్చీలో ప్రత్యేకత కొట్టవచ్చినట్లు చిత్రగుప్తుడు కనిపిస్తున్నాడు. అతడికి కుడివయిపున పెద్ద 'కంప్యూటర్' ఉంది.

అపోలో చంద్రలోకపు రంబ్రోలు చేసే ప్రధాన సాంకేతిక నిపుణుని పోజులో కూర్చున్న చిత్రగుప్తుడు. రామరాజును ఉగ్గిరగారమ్మని నిర్ఘాంతపోయి ఎవరూ తనవయిపు అంతవరకు చూడక పోయిన, అసలు చూడరపోతారా అని ఆశతో రెండుచేతులు జోడించి నిలబడిన రామరాజు భయంలోనే చిత్రగుప్తుడి దగ్గరకు వెళ్ళాడు. చిత్రగుప్తుడు అతని చేతికి దరఖాస్తు ఒకటి అందించాడు.

నువ్వెవరో, స్వర్గానికోళ్ళవానికి దరఖాస్తు పెట్టమంటున్నారు. కాలోలు నడుకొని రామరాజు ఆ కాగితాన్ని గబగబ పరిశీలించాడు. కాని అది ప్రశ్నల పత్రం.

వరీకల చెడవ ఏనాడో వదల్చుకున్న తనకు యీ పరీక్షాపత్రం ఏమిటి? అదీగాక యితరులను ప్రశ్నల పరంపరతో వేధించేవనకి ప్రశ్నల పత్రమా! ఖర్మ-అనుకుంటూ ప్రశ్నలపత్రంలో మొదటి ప్రశ్న పూర్తిచేద్దామని 'పెన్సిల్' తీసాడు.

అహోరాత్రేవణకు బయలుదేరిన తొండవలె గ్రద్దు ఒక్కసారి మిటకరించి అటుయిటుచూచి మొదటి ప్రశ్న చదివాడు.

"నీవు దొంగవా?"

ఇంతవరకు నువ్వు దొంగవా? అని ప్రశ్నించే ధైర్యం ఎవరూచేయలేదు. అదీగాక తమ వంశంలో 14 తరాలుగా అందరూ నిజాయితీగా బతుకుతున్నారు అందుకు తమ వంశంలో పేరెరికం తట్టుకోలేకపోవడంకన్న నిదర్శనమేం కావాలి? మరి ఈ ప్రశ్న ఎందుకు వేసినట్లు.

"ఒక్కక్కసారి 'కోడ్సు'లో లేని ప్రశ్నలు ఇస్తూంటారు యూనివర్సిటీ వారు. అలాగే సత్యలోకంలోకూడాన్నీ అవకతవక ప్రశ్నలు ఇస్తూంటారన్న మాట" అని తనకు తాను సర్దిచెప్పుకొని, "కొంగమనకాదు" అని అరుచుగా జవాబువ్రాశాడు. రెండవప్రశ్న పూరించాలను కుంటుండగా తాను వ్రాసిన వ్రాత అక్షరాలు చెరిగిపోయాయి. అంగేగాడ "నీవు దొంగవే"- అని అక్షరాలు ముద్రిత మయాయి.

"ఇదేదో జానపద సినిమాలో మాంత్రికుని గుహయవలె ఉందే" అనుకుంటున్న రామరాజుకు మాటలు వినిపించాయి.

"నీవు నిజాయితీపరుడవుగా జీవిస్తుంతుడవుగా కనపడగలవంటే, నీ నువ్వు వ్రాసికలో జరుచేస్తున్నవుకుంద

రంగనాథ్

సారి ఒక మిల్లు యజమానిగురించి వ్రాయడానికి భయపడ్డాడు.

పైగా అతమాన్ని కప్పిపుచ్చడానికు అస్పష్టతగా ఉందని శెలవుపెట్టి తప్పించుకున్నాడు.

పిచ్చివాడా! భూలోకంలో కంటికి కనిపించిన నేరాలకే శిక్ష విధింపబడుతుంది. సత్యలోకంలో మానసిక పాపాలకు శిక్షలు విధిస్తారు."

ఆనాటి ఆ సంఘటన గుర్తుకువచ్చిన రామరాజు సిగ్గుగా ముఖమించుకు పోయాడు. అతను రెండవ ప్రశ్న చదివాడు.

"నీవు వ్యభిచారివా?"

వెనుకాముందూ ఆలోచించకుండా అతను-"లేదు"- అని వ్రాసేశాడు.మరుక్షణంలో ఆ అక్షరాలు తుడుచుకుపోయాయి.

సత్యలోకంలో తను ఇంతధైర్యంగా అసత్యం వ్రాస్తున్నాడా అని రామరాజుకు ఆశ్చర్యం గలిగింది.

"ఆ రోజురాత్రి...నాలివానలో తను ఒక యింటిలో ఆశ్రయం పొందాడు. ఇంటాయనకు రెండవభార్య. ఆమె ప్రతికదలికను తను ప్రత్యేకంగా పరికించాడు. ఆమెను పొందాలని ఎంతో తపన పడ్డాడు. అది మానసిక వ్యభిచారమే..." అనుకొంటున్న రామరాజుకు "అవును"-అని బదులు వినిపించింది.

అతని తల తిరిగింది. ప్రతి 'అనుభూతి స్పందనా' అమ్మగుడ్డినట్లుఉక్కిరి బిక్కిరి చేసి పరిధంగా పార్శ్వమయింది. దీనికి పశ్చాత్తాపం చెప్పే జవాబు ఏమిటి?

అక్కడినుంచి క్షణికి రూపాంతరంతుంది కానీ నాశనంలేదు. మానసిక పంపర్కణలు ఆలోచనారంగాలై వాతావరణంలోకలిసిపోయిసత్యలోకంలోనమైనా అవుతున్నాయిన్నమాట. అబ్బ ఈ పిచ్చిగా సాంకేతిక ప్రగతి భూగోళంలోనే అన్నాళ్ళకు సాధ్యమవుతుంది.

పలుపిచాల ఆలోచనలతో అతను ప్రశ్నలపత్రం పూరించాడు. అంతులో రయిటయిన జవాబులు చాలా తక్కువ తప్పినవి ఎక్కువ.

రామరాజు ప్రశ్నల పత్రం పూర్తి చేసి చిత్రగుప్తునకుఅందించాడు. అతను ఆ కాగితం ప్రక్కనున్న 'కంప్యూటర్'లో వేశాడు. మరుక్షణంలో'కార్డ్' వచ్చింది. చిత్రగుప్తుడు కార్డు పరిశీలించి రామరాజుకు ఇచ్చాడు. అతడు కార్డుమీద అక్షరాలు చదువుకున్నాడు.

"నీవు తిరిగి భూలోకానికే వెళ్ళాలి. స్వర్గంహామాలన్న నీమనస్సులోపలోకి పెంజారు చేయబడింది. గడువు పూర్తి కాగానే నిన్ను నీ దేశానికి పంపివేస్తారు. నిజంగా బ్రతుకుతున్నట్లుపలిం ఎక బ్రతుకులో నిజాన్ని సాధించు."

అంతాబాగానేఉంది. కాని గడువు ఎంతకాలమని? ఎంతో కష్టపడి 'అతి మంచిగా బ్రతికికిక్కడకు వస్తే మళ్ళీ భూలోకానికే పొమ్మంటాడేం ఏం బాగా లేదు ఖర్మ!

* * *

ఆలోచనతో నడకసాగిస్తున్న రామరాజు అప్పటికే స్వర్గంయొక్క పింపద్వారం వద్దకు వచ్చేశాడు.గబగబపింద్వారం దాటి విశాలమయిన ఆ హాలులో ప్రవేశించాడు.

అక్కడ కృష్ణుడు, ఏసు, అల్లా, పెద్దపెద్ద కుర్చీలలో కూర్చునిఉన్నారు. హాలంతా జనంతో కిటకిటలాడుతున్నది, అందరూ బ్రహ్మ అగమానిని నిరీక్షిస్తున్నారు. ఇంతలో దివ్యప్రకాశంతో బ్రహ్మ వచ్చాడు 'బ్రహ్మ రూపిణుడు' అని రామరాజు నిర్ధారించుకోలేక పోయాడు. అందరూలేచి వందనంచేసారు. అందరివృష్టినీ మనిషునూ కేంద్రీకృతంచేస్తూ బ్రహ్మ

(మిగతా 4వ పేజీలో)

హేమాచల లక్ష్మీనృసింహ క్షేత్రము

ఆంధ్ర ప్రదేశమునందలి వరంగల్ జిల్లాలో వరంగల్ పట్టణమునకు తూర్పున 150 మైళ్ళ దూరమున, గోదావరీ దక్షిణతీరమునన్నదీపుణ్య క్షేత్రం రావణుడు తనచెల్లెలగు శూర్పణఖకు అరణముగానిచ్చిన దండకారణ్యమున నున్న హేమాచలము ప్రాంతమునకే పదునాలుగుచేల రాక్షసనైన్యముతో ఖర దూషణాదులు శ్రీరామునిచే నేలమట్టమైనరని రామాయణప్రమాణము. శ్రీరాముడీ స్వామినర్చించునట్లును అగస్త్యుడీ ప్రాంతమున కొంతకాలము నివసించునట్లును, ఆయన దీనికి హేమాచలమకు నామమొనర్చినట్లును జనశ్రుతిగూడ వినవచ్చుచున్నది. భారత భాగవత శాస్త్రవారివట ఇటీవలజరిపినపరిశోధనలవలని బంగారము, ఇనుము, బొగ్గు, తమరు దాపులున్నట్లు ఆధారములు లభ్యమైనవిగన రీ పర్వతమునకు హేమాచల పేరుండుట అస్యర్థకము.

ఇప్పటమాగానంద నారసింహుడు లక్ష్మీసమేతుడైయున్నాడుపీరాంజనేయుడు నలువైపుల క్షేత్రపాలకుడుగా నుండగా సమీపగ్రామము పల్లూరున గుట్టపైకి మధ్యలోయలోనుండి చక్కని కాలిబాట దేవలయమువద్ద మామిడితోటలపద్య "చింతామణి" యనుపేర పెద్దకోనేరు. సంతతధారగానారుచున్న నెలయేరు. యాత్రికుల సౌకర్యార్థము సత్రములు (శిలావర్ధలోచున్నవి)చక్కని కల్యాణ మంటపము. పై శాఖపూర్తియకు కల్యాణోత్సవము, ఇవిఇటట పేర్కొనదగిన విశేషములు.

ఈ క్షేత్రమునర్చించి తరించుటకు దేవాలయసౌకర్యములు పునరుద్ధరించుటకును ప్రభుత్వముగాని ఉదారులగు ఆస్తికవరులుగాని పూనిక వహించుచో నది పుణ్యహేతుగాగ పరోపకారితయు ప్రజోపకారితయునగును.

పూటూరి

సాయిసీతారామారావు

వారిలో ఉమామహేశ్వరుడు ద్వారపాలకుడుగానున్న పవిత్ర పుణ్యస్థలమీ క్షేత్రము. ఈ ఉమామహేశుని ఎరక రాముడు ప్రతిష్ఠించెనందురు.

ఈ క్షేత్రాధిపతియగు నృసింహుని మహిమలువర్ణింపనలవిగానివి. పూర్వము స్వామియొక్కడే ఉన్నప్పుడు స్వామి దృష్టిసోకిన ప్రాంతమునమున్నసృసింహ సాగరమను గ్రామము సంవత్సరమున కొకమారు అగ్నికాహుతియై పోవుచుండెడిదట. అదిగుర్తించిన గ్రామస్థులు పెద్దలసలహాపై స్వామికి పక్కనలమున లక్ష్మీవిగ్రహముగల స్వర్ణపతకము ప్రతిష్ఠించినట్లును, నాటినుంచి స్వామికాంతించినట్లును బతిహ్యముగలదు. నేటికిని లక్ష్మీవిగ్రహముగల పతకము తొలగించిన వెంటనే నృసింహసాగరము దగ్ధమగుట జరుగుచునేయున్నది. స్వామి నాభిదేశమునుండి మంచిగంధమువంటి ద్రవము స్రవించుచుండుట మరొక విశేషము. విగ్రహము కరాళ భీకరమైనను స్వామిభక్తి కల్పద్రుమము.

ఈ దేవాలయ నిర్మాణము గురించి చారిత్రకాధారములు శ్రీకృష్ణదేవరాయల కాలమునుండి లభించుచున్నవి. కాకతీయులకాలమున నది ఉద్భవదశయందున్నట్లు సాక్ష్యములుగా నేటికిని శిథిలములైన కోటగోడలు గన్పడుచున్నవి. పురాతత్వశాఖ వారివట పరిశోధించిన కాకతీయులచరిత్ర కొంత బయల్పడగలదు. స్వామికి కృష్ణదేవరాయలు, కాకతీయులు సమర్పించిన మణిమాణిక్యములు, స్వర్ణాభరణములు భద్రాద్రిదేవాలయమున భద్రపరుచబడి [కాల క్రమమున భద్రాద్రి సంపదలోనివిగా పరిగణింపబడినందున] మరల నిటకు చేరనట్లు విమర్శిడిగలదు. అశ్వారావుపేట, నూజివీడు, నూగూరు సంస్థానాధీపతులీ స్వామికిచ్చిన మడిమాన్యములున్నట్లే అన్యాక్రాంతములై నేడు నశించినట్లు చరిత్రగలదు. ఇటీవల ఈ క్షేత్రమును, ఇప్పటమున్న వేడుగోపాలస్వామి ఆలయమును, చింతామణియను పుష్కరిణిని బట్టలు పునరుద్ధరించి పునఃప్రతిష్ఠాదికము జేయుచుకి.

క్షేత్రప్రాంతమున ప్రకృతిశోభస్థిరపనిలదిగానది. నలువైపుల పర్వతముల మధ్యనున్నదీ క్షేత్రము. తూర్పు పడమట కొండలు ఉత్తరదక్షిణములనున్నదీపుణ్య క్షేత్రము. నలువైపుల పర్వతముల

శ్రీ మద్రామాయణ మధురస నిష్యందిని—9

అమృతవిద్య

శతాక్షరీ గాయత్రీ రూపమున "అమృత విద్య"ను భూలోకమున ప్రచారమొనర్చినవారు బ్రహ్మ వశిష్ఠ విశ్వామిత్రులని పేర్కొని దాని గురించి కొన్ని వివరములను గత వ్యాసమున ప్రస్తావించితిని. మహాభారతమాశ్వమేధిక పర్వమున నీ విద్యా ప్రవర్తకుల నామధేయములును, స్పష్టమైన ప్రమాణములును లభించునవి ఇట ప్రస్తావింతును.

రచయిత

అనుశాసనిక పర్వమున నూటపదవ అధ్యాయమున భీష్ముని చే జపయజ్ఞము చెప్పబడియున్నది. శంతనుని వలన "ఇష్టనిర్వాణ మంత్రము" పఠనముగా బడిసి ఈ విద్యనాయన సాధించెను. అది మృత్యుంజయ జపమనుటకు ప్రమాణ మేమంత్రము "నమో వసిష్ఠాయ మహావ్రతాయ..."యని ప్రారంభింపబడి శివస్తోత్రరూపమున "సహస్రశీర్షాయ నమశివాయ"యని కొనసాగుటయే. దేవతలందు రుద్రవసు-ద్వాదశాదిత్య- విశ్వేదేవ- పితృదేవ- వండీశ్వర- వినాయక- విష్ణు- శక్తు-కుమార అంబికలును, ఋషులందు యవక్రీత- కణ్వ- నారద- దూర్వాసాదులును ఈ పవిత్ర జపమునుజేసినిని అటజెపబడియున్నది. శాంతిపర్వమున పింగళ గీతలో విషయమునే "నవద్వార పురం గత్వా హంసోహ మయతో వశీ"యని ప్రస్తావించును.

[శాంతిపర్వమున "నారాయణీయము"న ఆర్తోద్ధరణకై శ్రీకృష్ణుడును "రుద్రార్చన" జేయమని యిన్ని వాక్యములు మున్నే ఉపదేశించితిని] తగి వర్గీత యం దందువలనే

"ఆదిత్యానామహం విష్ణుర్జ్యోతిషాం రవి రంశుమాన్
మరీచిర్మరుతా మస్మి...రుద్రాణాం శంకరశ్చాస్మి" యనియును
"త్వంబ్రహ్మ సర్వ దేవానాం రుద్రాణాం నీలలోహితః
ఋషభస్త్వం పవిత్రాణాం యోగినాం నిష్కలశివః
సామవేదశ్చ వేదానాం యజుషాం శతరుద్రియం"అనియును

శాసనిక పర్వమునను

"యస్త్వం చేత్తి నమాం వేత్తి యోమతం సహి మామను
రుద్రోనారాయణశ్చైవ సత్యమేకం ద్విధా స్మృతం" అని శాంతి పర్వమునను ఈ విద్యగూర్చి వక్కాణింపబడి యున్నది.

ఈ విద్యావ్యాప్తి అనంతరము (భారతమునను) ఇట్లున్నది.

"ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహ మవ్యయమ్
వివస్వాన్ మనవే ప్రాహ మనురిక్ష్వాకవేబ్రవీత్
ఏవం పరం పరా ప్రాప్తం ఇమం రాజర్షయో విదుః
సకాలే స్వేహ మహతా యోగో నష్టః పరంతపః
స ఏవాయం మయాతేద్య యోగం ప్రోక్తః పురాతనః
భక్తోసి మే సఖాచేతి రహస్యం హ్యేతదుత్తమమ్ -

మరల ఈ విద్య ఎందరికో లభ్యమై

మిగతా 5వ పేజీలో

పి. వి. ఆర్. రావు

మీ పాపాయికి బుద్ధి
చెప్పినట్లే ఆ జలుబుకూ స్వస్తి చెప్పండి.
మందలించండి, ముద్దుచేయండి.

రబెక్స్
అంతా మీ ధోరణిగలదే! జలుబుపై ఓ దెబ్బవేసి ముద్దుగా దూరం చేస్తుంది. ఆపైన మీ పాపాయికి ఉపశమనం, హాయి...
రబెక్స్
మంటగానీ, అంటుకు పోవడంగానీ లేకుండా జలుబులు సుండి ఉపశమనాన్నికలిగించే శక్తివంతమైన మలాము
డైక్లోఫెనాక్ వంటి అధునాతనమైన మందులను తయారుచేసే Hoechst/ఆలెంబిక్ ఉత్పాదన
everest/565/A(W)-8

అట్లాస్
పరిచయపు సైకిలు
బ్రాండ్‌నేమ్‌లో ఇటువంటి సైకిళ్ళల్లో ఇదే మొదటిది
★ Rs.349.45

సైకిలు పందాలలో ఆసక్తి ఉన్నవారికిగాను
మొదటి సిసలయిన రేసింగ్ వోడలు
● ఫ్రేమ్ - 54 సెం.మీ. సైజు వాణ్యమయిన ఉక్కు. ట్యూబింగ్‌తో నిర్మాణమయిన డైమండ్ రకం.
● హేండిల్- భారీగా నికిల్, క్రోమియమ్ వేయబడింది. డ్రాప్‌డు, మార్చుకోడానికి వీలుగా బాగా వంపు, వివిధ గ్రిప్‌లు.
● పెడల్ - రబ్ బ్రేప్, రబ్బర్ రకం పెడల్, తోలు స్ట్రేపు.
● డబుల్ ఫ్రీ చక్రం - 14 పళ్ళు అతకబడ్డాయి. 18 పళ్ళు కదులుతాయి.
● శాడిల్ - ప్రత్యేకం బాబొందిన తోలు రకం.
★ నూరించబడిన గరిష్ట రిటైల్ ధర స్థానిక పన్నులు అదనం.
అట్లాస్ ఇండియాలో విరివిగా అమ్మకం జరుగుతున్నది

సత్యలోక యాత్ర

(శివ పేజీ తరువాయి)

గంభీరవాణి ఇలాపలికింది.

"జీవాత్మలారా! స్వర్గంలో యీనాడు మీకుందరికీ సరిపడుస్థానంలేదు. అవాంతర ప్రళయం కారణంగా చాలమందికి పర్యాటక ముక్తిలభించింది. ఇక్కడ ఉండరికీ స్థలంచాలదు. కనుక మీలో కొందరు తిరిగి మానవలోకానికి వెళ్ళిపోవాలి.

మీరందరు సత్పురుషులు కనుక మీలో మీరు సంప్రదించుకొని మీలోటి వారికై త్యాగంచేయండి-"

అప్పుడు నలుప్రక్కలనుండి "పరబ్రహ్మా! మలోక స్వర్గాన్ని సృష్టించు"- అనే శబ్దాలు వినిపించాయి.

సమరదహనంచేసిన పరబ్రహ్మ "నన్నయ్యలారా! నాకు కొన్ని నియమాలున్నాయి. వాటిని అతిక్రమిస్తే ప్రకృతి ధర్మమేనశిస్తుంది. కనుక ఈ ఆత్మీయుకవర్తిత్తులలో మీరే త్యాగధనులై స్వర్గాన్ని సృష్టించి రక్షించుకోవాలి అందుకై మీకు మూడుఘడియల వ్యవధియిస్తున్నాను-" అని పరబ్రహ్మ అంతర్ధానమయాడు.

పరబ్రహ్మ యిచ్చినమూడుఘడియల వ్యవధి మత ప్రవర్తకుల పాలిట పరీక్షా సమయమయింది. ప్రజలు అందరూతమ తమ మతాధ్యక్షులను చుట్టుముట్టారు.

ఒక మొసలివాడు కృష్ణుని వద్దకు వెళ్ళిపాదాలు స్పృశించి వినయంగా "ఖురాన్, నేనే సర్వ శ్రేష్ఠదని నీవు గీతలో అన్నావు ఎంత అబద్ధమాడావు! నీకన్నా, అసలు పీరందరికన్నా శక్తి యుక్తుడైన పరబ్రహ్మ ఇక్కడ ఉన్నాడని చెప్పనేలేదేమీ! నీ మాయమాటలు నమ్మియింతకాలం నేను గీతా పారాయణంచేసాను. ఎందుకోసమనుకున్నావ్? తుమ్లేచ్ఛులకు స్వర్గమిచ్చి నాలోటాళ్లను మానవలోకానికి తిరిగి గెంటేస్తావేమి కాదు-" అన్నాడు.

చిరునవ్వే వదనంగా గల శ్రీకృష్ణుడు "పిచ్చవాడా! గీతా తత్వం తెలిసినవాడెవడు స్వర్గాన్ని వేరుగా, మానవలోకాన్ని వేరుగా భావించడు-" అన్నాడు.

"కాని నేను స్వర్గంలోనే ఉంటాను. నేనెన్ని మంచి పనులుచేసానోయాకాస్త చూడు మంటే తగినంత ప్రోత్సాహం లేకపోవటంవలన అభివృద్ధి అవుతుంది"? అని ముసలివాడు కోపంతో తిగిపోయాడు. కృష్ణుడు అతనిని సమాధానపరిచాడని ఘటికోక్తి చెబుతున్నాడు రామరాజు" అక్కడికి కొంతదూరం నడిచాడు. అక్కడ మహమ్మద్‌ను ముసల్మానులు పట్టుకొని 'ఖురాన్' కోసం పీడిస్తున్నారు. మాటలు మాటలు పెరిగాయి. చివరకు ఆయా మతానుయాయులు తమ ప్రవర్తన నిస్సయతను గుర్తించి పరస్పర సందేహములకుదిగారు. అదే అనునని. మత ప్రవర్తకులు తప్పుతున్నారు.

కాలాలు-మిరియాలు నూరుతున్నవారికి ఆ హోటలో కత్తులు కనిపించాయి. ప్రతివాడు ఆగ్రహావేశాలతో కత్తితీసుకొన్నాడు. ఒకరిమీదికొకరు అరిమించారు.

ఆ కొట్లాటలో తనకు ఏ ప్రమాదమయినాజరిగితే, టూలీకాపికి ఈవార్తలు అరిచించే పత్రికా ప్రతినిధి ఉండడన్న దూరదృష్టితో మహాదాశయంతో రామరాజు ఆత్మరక్షణార్థం ఒక స్తంభం దాటుకు తప్పుచున్నాడు.

పరస్పరవిద్వేషంతో, స్వార్థసామ్యాన్ని విస్మరించుకొంటున్నవారందరిలోనుమాంత కుల్ కన్నిచారతనికి. సంపదను అందరికీ పంచక కాపే అనుభవిస్తున్నవారిని, రాక్షసుడని. అతడి శర్మపాపమని నిందించిన ఈ నత్పురుషులు, శుద్ధ సాత్వికులు ఇక్కడ ఏం చేస్తున్నారు? తమ సుఖం కోసం, పైవాడు కన్నీళ్లు కార్చి తన్నుకుపోకూడన్న కక్షతో కత్తులు చేతపట్టి సత్పురుషుల్ని హతమారుస్తున్నారు. దీనినే ఏమనాలి? రక్తకాలుగా ఆలోచిస్తున్న రాక్షసరాజు వద్దకు ఒక కత్తి వచ్చి పడింది. కత్తిని పరిశీలించాడు.

"పాంచ భౌతిక సుఖాల కోసం స్వర్గాన్ని ఆశించేవారిని యీ కత్తి గాయపరుస్తుంది. ఈ కత్తిని చేతపట్టిన మనిషి రాగద్వేషాలను జయించలేక్షని అర్థం" అని ఆ కత్తిపై లిఖించబడి ఉంది.

రామరాజు ఆదివడివి. కత్తి క్రింద పారేసి చుట్టూ పరిశీలించాడు. అంత విషమ పరిస్థితిలోను అక్కడ కొందరు మతభేదం లేకుండా మందహాసంతో మాట్లాడుకుంటున్నారు. వారికి యుద్ధం గురించి పట్టినట్లేలేదు. మూడు ఘడియలలో వారాలోకం వదిలిపోవాలన్న దాన్నుకూడా వారికిలేదు. వారిలో ద్వేషంలేదు. కోపంలేదు. యుద్ధంలో అలసినవాడు మాత్రం అయాసంగా తత్తరపడి అశగా చూస్తున్నాడు. కొందరు మాత్రం కత్తులు రుళిపిస్తూనే ఉన్నారు. అందరినీ అనునైపు కేంద్రీకరింపజేసుకుంటూ దివ్య ప్రకాశంతో పరబ్రహ్మ సాక్షాత్కరించాడు.

"జీవులారా! ఏ పరయితే యీ యుద్ధంలో పాల్గొనలేదో వారే నిజంగా స్వర్గలోక నివాసానికి అర్హులు. చరాచరసృష్టి ప్రారంభవేళ ఆవరించి ఉండే నిశ్శబ్దమే స్వర్గం. కావిమాయచే కళ్ళు బడిన పంచభూతాత్మకమైన శరీరంతో సుఖాలు అనుభవించి, అలాంటి సుఖమే స్వర్గమని భావించేవారికి స్వర్గశాంతి లభించదు. కామక్రోధాది అరిషడ్వర్గాలలో కొట్టుకుపోతున్నవారిన్న మాట్లు.

స్వర్గ, మృత్యులోకాల మధ్య సమభావ దర్శనంచేయగలవారికి చేయూత నివ్వడమేనా ధర్మం. అని పరబ్రహ్మ అక్కడనుండి అంతర్ధాన మయ్యాడు.

అందరూ తమకు జరిగిన శాస్త్రికి బాధపడ్తూ, సమదర్శులను మెచ్చుకొంటుంటే రామరాజు పరబ్రహ్మ తెలివికి ఆశ్చర్యపడ్డాడు.

గాయపడిన వారిలో కొందరు ప్రక్కవారితో గుస గుస లాడ్తున్నారు.

"తత్వ గ్రంథాలు చదివి, స్వర్గం గురించి వ్యామోహం పెంచుకొని భౌతిక శరీరంతో సుఖపడలేకపోయాం. మనం వంచితులం" అని కొందరు వల వల పడుతున్నారు.

"అలా నిరాశపడకు బాబూ! మనల్ని సృష్టించిన 'ఖుదా' అసలు స్వయానం బయటపెట్టి మనలోకంలో అడిగైన దుష్ప్రచారంచేద్దాం. అప్పుడు ఖుదా 'అన్నత'ను మన కాళ్ళదగ్గరకు పంపుతాడు. ఓటమిలోనుండి ఉత్తేజం పొందాలి అని ఒక ముస్లిం సోదరుడు తన వారిని సముదాయించి, కర్తవ్య బోధ చేస్తున్నాడు.

నిరాశతో ద్వేషం పెంచుతున్న మనుష్యులు వాళ్ళు అనిపించింది. రామరాజుకు.

అప్పటికే స్వర్గలోక నివాసానికి అర్హులు అయిన వారు వెళ్ళిపోయారు. భగీరథుడు చెప్పిన చెంత సూక్ష్మమైనదో అంత సంక్లిష్టమైనది. అదే రాగ ద్వేషాలు చంపుకోవడం.

ఆలోచిస్తూ నడుస్తున్న రామరాజు స్వర్గం చివరి అంచులకు వచ్చేశారు.

అక్కడ చల్లటి చిల్ల వాయువులు సుగంధాన్ని వెదజల్లుతున్నాయి. నలుప్రక్కల ప్రకృతి అందాలు పురివిప్పుకొన్నాయి! విశాలమయిన పచ్చిక బైదానాలలో చాలా తక్కువ మంది స్త్రీ పురుషులు ఉన్నారు. వారందరూ మద్యపానం చేస్తున్నారు.

స్వర్గంలో వీరు దిగంబరులా! లేక "హిప్పీ" నాగరికతకు ఇదిజన్మస్థలమా! అన్నట్లు అందరూ పొడవైన శిరోజాలతో వివిధ రంగులతో దిగంబరంగా ఉన్నారు. అందరి శరీరాలు వింత వస్త్రాలు చెందుతున్నాయి. అందరి వదనాలలో ప్రశాంతత వెలుగుతోంది తప్ప స్త్రీ పురుష సంబంధమయిన కోరికలవలన జనించే వికారాలు ఏం లేవు వారిలో ఏ ఒక్కరి నయినా ఇంటర్వ్యూచేసి స్వర్గంలో హిప్పీయిజం' అనే పేరున పేపర్లో ప్రచారం చేయాలని ప్రచారంలోనుకున్నాడు. రామరాజు. కాని వారిలో ఖ్యాదరు అతనికి ఆ అవకాశం యివ్వలేదు. కొందరి దగ్గరకు అతను వెళ్ళి అడగగలైర్యం చేయలేక పోయాడు. కాని అతని దగ్గరకు పొడవైన దిగంబరి ఒకడు వచ్చాడు. అతడి శరీరం పండు తమలపాకు రంగులో మిసిమి వస్త్రాలు వెదజల్లుతోంది. రాగి రంగులో పొడవయిన జుట్టు, గడ్డం. వాటిలోకన్నించి కన్పించని ముఖం. విశాలంగా మెరుస్తున్న నయనాలు. రామరాజును క్షణం ఆకర్షించాయి.

మరిలా దిగంబరంగా ఉన్నారేం? మీకు సిగ్గు వేయడంలేదూ" రామరాజు ఆ వ్యక్తిని సూటిగా ప్రశ్నించాడు. అతడు మందహాసంచేసి "పిచ్చివాడా! నువ్వు మరల భూలోకానికి వెళ్ళవన్నావు అంటే మాయనన్ను ఆవరించే ఉన్నదన్నమాట. అయితే యీ మాయ అహాయకులను మోసం చేయడానికి తెలివయినవాడు వాడే విధానమని అపప్రథ ఉంది. కాని అది నిజం గాదు... అసలు ఏదీ కన్పించక పోవడమే మాయ. నీ శరీరంలోని అంగాలు నీకు పూర్తిగా తెలియవు. వాటి వికాస, వర్తనాదులు "నీవు" అనుకొంటున్న 'నీ' చేతిలో లేవు. ఇవి కాదనగలవా' అని సూటిగా ప్రశ్నించే సరికి రామరాజు "అవునన్నట్లు" తలూపాడు.

నీవు వెళుతున్న లోకంలో 'అజ్ఞాన మాయా' వరణమేకాక, "విజ్ఞాన అహంకారపు" అవనిక కూడా ఉంది. ఆ అవరణలు తన యథార్థ స్థితిని మరుగుపడుస్తాయని, మనిషి గుర్తించడు సరికదా అవే తన నుండి రక్షిస్తాయని, భ్రమిస్తాడు. భ్రమిస్తున్నానని తెలుసుకోవడమే విరాగం. అది సిద్ధించిన మాకు అవరణ యేమిటి? అచ్చాదన యేమిటి?"

దిగంబరి అంతవేపు గంభీరంగా మాట్లాడినా అతనిలో అలసట లేదు. ఆయాసం లేదు.

"శాంతికోసం మనిషి ఏర్పడచుకుంటున్న అవరణలన్నీ అతడిచుట్టూ అసంతృప్తి కోటలు నిర్మించి అశాంతి పిరంగులు పేలుస్తుంటాయి." అని అడిగంబరి తన ప్రశ్నకు సమాధానం చెప్పాడని విశ్వసించుచున్న రామరాజు రెండవ ప్రశ్న వేశాడు.

"మహాత్మా! ఇది స్వర్గం కదా. ఇక్కడ ఇంద్ర సభ లేదు. రంభాదులు లేరు. ఏమిటిదంతా?"

"నాయనా నీవు తిరిగి భూలోకానికి వెళుతున్నావు. అక్కడకు చేరగానే స్వర్గం గురించికొన్ని విశ్వాసాలు నీకు లేకపోతే నువ్వు రాక్షసుడుగా మారతావు.

అత్యతో నేరుగా సంబంధం ఉన్నవాడు పరబ్రహ్మ. అంటే పరబ్రహ్మ స్థితి ఒక అధ్యాత్మిక మానవదశ. ఆశక్తి ఆత్మోన్నత్యానికి ఉపకరిస్తుంది పరబ్రహ్మస్థితి స్వర్గం. స్వర్గమే పరబ్రహ్మస్థితి. ఆ స్థితికి అందుకొన్న ఆత్మకు స్వర్గమన్నమాటయాలు స్వర్గ మర్త్యలోకాలు ఒక్కటిగానే ఉంటాయి. ఇక్కడ, తనసత్యలోకంలోభోగభాగ్యాలు శ్రీ సుఖం కోరడం అవివేకం. మూర్ఖత్వం" అని అడిగంబరి పెద్ద పెద్ద అంగలు వేసుకొంటూ వెళ్ళిపోయాడు.

రామరాజు అతనిని అనుసరించాలని అటుఇటు చూస్తుండగా ఇద్దరు దేవదూతలు వచ్చారు. వారు ఆయుధాలతో తనను తరమాలని వచ్చారని గ్రహించిన రామరాజు భయంతో పెరుగులంకించు కొన్నాడు.

మరుక్షణంలో ఆకాశపుటంచుల నుండి తనను ఎవరో బలవంతంగా, నిర్దాక్షిణ్యంగా క్రిందకు తోసివేసినట్లు అనిపించడంతో "కెవ్వున" కేకపెట్టి రామరాజు పక్కమీదనుండి క్రింద పడ్డాడు. అంతలో మెలకువ వచ్చింది. అంతాకల.....అంతాకల్లు.....

(అయిపోయింది)

జ్ఞానోదయం

(శివ పేజీ తరువాయి)

చేసింది. అందులోనూ పెద్దకూతుళ్ళకు పెద్ద అల్లుళ్ళు ఒట్టలతోసహా! పెద్ద అల్లుళ్ళిద్దరూ వాళ్ళకు తెచ్చిన బట్టలుచూసి మీహాలు మార్చుకున్నారు గాని వెంకట్రావు మాత్రం కిమ్మనలేదు.

ఆ రాత్రికే వెంకట్రావు పెద్దలు పిల్లను తీసుకొని వెళ్ళి తెల్లారి రాత్రి భోజనం అక్కడే జరిపిస్తాం అన్నారు. పిల్లతోపాటు సత్యవతమ్మ, పెద్దకూతురు యిద్దరు అల్లుళ్ళు కూడా బయలుదేరారు. వెంకట్రావు ఊరు చేరేసరికి ఉదయం పదయింది. పగలు భోజనాలయాక తలస్నానాలు చేయించి సంప్రదాయమైన తతంగం అంతా ముగిసేసరికి రాత్రి తొమ్మిదయింది. కామాక్షికి ఎప్పుడెప్పుడు తన భర్తతో ఏకాంతం కొరుకుతుందా-అంత పెద్ద ఆఫీసరు భర్తతో బి.ఏ. చదివితను. ఎలా మాట్లాడగలుగుతానో అని ఆలోచించుకుంటూంది.

ఆ క్షణం రానే వచ్చింది. సరిగ్గా తొమ్మిదిన్నరకు గదిలోకి పంపారు. లోపలకు వెళ్ళగానే వెంకట్రావు పాదాలకు దణ్ణంపెట్టి "మీరు చాలా గొప్పవారండీ!" అంది కామాక్షి గుండె నిండుగా కృతజ్ఞత నింపుకుని.

"నేను సామాన్యుడిని. అలాఅనకు!" అన్నాడు వెంకట్రావు కామాక్షిని గుండెకు హత్తుకొని.

"ఇంత పెద్ద చదువు చదివి, అంత గొప్ప జీతం సంపాదిస్తూ యీరోజుల్లో కట్నం తీసుకోకుండా చేసుకునే దెవరండీ!" అంది లతలా వెంకట్రావుని పెనవేసుకొనిపోతూ కామాక్షి.

"పదోక్లాసు పెద్ద చదువా! నీకేమీ. ఏ. ఏ. అంటే నాకంటే ఎక్కువ చదివావు!" చిరునవ్వుతో అన్నాడు వెంకట్రావు.

కామాక్షి తృళ్ళిపడింది.

"మీరు... మీరు... పదో క్లాసా!" కామాక్షికి నింగీ నేల కలిసిపోలపకుండా గిజ్జున తిరుగుతున్నట్లుంది. మెకానిక్-600 రూ. జీతం అంటే వెంకట్రావు బి.యి. చదివుంటాడనుకున్నాడు. కనీసం సెక్షన్ కోర్సు పాసో చదివుండాలని భావించారు. అసిస్టెంట్ యింజనీర్‌కి 600 రూ. రావు మెకానిక్! మరి-మరి-యీ పదోక్లాసు మెకానిక్ ఏమిటీ...!

"ఛీ" అని వెంకట్రావుని త్రోసి తలుపు తడాలున తెరుచుకొని (పెళ్ళి పిల్లా చదువుకున్నదే కనుక బయట అమ్మలక్కలు గొల్లెం పెట్టలేదని తెలుసుకోవాలి) వాళ్ళ అమ్మ ఒళ్ళో పడి-

"నా గొంతు కోస్కోనేపే అమ్మా!" అంటూ రాగం ఎత్తింది.

"ఏవే-మగాడు కాదా!" అంటే వాళ్ళమ్మ గాబరాగా!

"వట్టి పదో క్లాసేనంటా!" అంది రాగంలోనే కామాక్షి!

"నే ననుకుంటూనే ఉన్నానమ్మో-ఇక్కడోళ్ళంతా మోసం చేస్తారనీ! పరువే పోదాం-అయ్యో!..." రాగం కృతి కారస్థాయిలో అందుకుంది సత్యవతమ్మ.

"ఆగండి. ఉరిమినట్లుగా అన్నాడు వెంకట్రావు. "మిమ్మల్ని నేను చేసిన మోసం ఏమిటి?" ప్రశ్నించాడు.

"మెకానిక్కు-600 రూ. జీతం." సత్యవతమ్మ-బెక్కుతూ!

"అందులో అబద్ధం లేదు. నేను మెకానిక్కునే! నా జీతం 600 రూ!" సత్యవతమ్మ. కామాక్షి కళ్ళుతుడుచుకు కూర్చున్నారు.

"10వ తరగతి ప్యాసయ్యాక బొగ్గు బాయిలో పనిచేసాను, అక్కడే ట్రయినింగయిమెకానిక్ అయ్యాను. నేనెవరికీ ఏఅబద్ధాలు చెప్పలేదు. ఇప్పటికైనా మీరు ఆలోచించుకోవచ్చు. కాదంటే మీరు చేసిన ఖర్చింతా యిచ్చి మీ యింటికి పంపేస్తాను." వినుడుగా తన గదిలోకి వెళ్ళిపోయారు.

"ఇంతకంటే మంచి భర్త నా కెక్కడా దొరకడు. డిగ్రీలు లేకపోయినా నిజాయితీ ఉంది. భార్యను పోషించుకునే శక్తిస్థైర్యం అయనలో ఉన్నాయి, వదేసి వేలు తీసుకున్న బావలుచేసే ఉద్యోగం వ్యవసాయమేగా! నాకు నువ్వు యిచ్చిందేవిటి-యిక వెళ్ళరండి!" అంటూ తల్లిని తిట్టినట్లుగా చెప్పి కోపంగా గదిలోకి వెళ్ళి తలుపు కళ్ళన మూసి గడియ పెట్టుకొంది-జ్ఞానోదయమయిన కామాక్షి!

చెల్లాయ్

- పి. కృష్ణా ఆదిశేషు

వీధులన్నీ తిరిగి తిరిగి అద్దెకొరకు ఇల్లు దొరకక అలసటతోపాటు ఏడుపు కూడా వచ్చినంత పనయ్యింది. ఈ మహానగరంలో ఇల్లు అద్దెకుదొరకడం చొప్పవరంగా కనిపిస్తుంది.

దాహంగాఉంది ఒకసారి గట్టిగా కలియ చూచాడు ఏహోటలైనా కనిపిస్తుందేమో దప్పిక తీర్చుకొని కొంచెం (ఓకప్పు) తేనీరు తీసుకోవాలను కున్నాడు మాధవరావు తన బుల్లి ప్రాణానికి. దురదృష్టవశాత్తు కనుచూపు మేరలో ఏహోటలూ కానరాలేదు.

నడుస్తున్న బాట కుడిప్రక్కల పెద్ద పెద్ద భవనాలు అందమైన పూలమొక్కలతో వాళ్ళ యజమాన్ల స్టేటసును తెలియ పరుస్తున్నాయి.

అది మలక్‌పేట అంధ్రుల నిలయం అంటారు అబిడ్స్‌లో నివసిస్తున్న వారందరూ పెద్ద పెద్ద ఉద్యోగస్థులే

నిదుకూహంతో ఇక ఇల్లు దొరకకుండా అన్నకొనఆశ పీల పులుపు తిడుగుతున్నమాధవరావుకి "అన్నయ్యా" అన్న తియ్యటి పిలుపుతో ఆశ్చర్యంగా ఎవరా అనుకొంటూ వెనుకకు తిరిగాను.

ఎదురుగా హిందూ సంప్రదాయం ఉట్టిపడుతున్న తెలుగు ఆడపడుచులా చీరను మెడచుట్టూ (ఒంటిచుట్టూ) కప్పుకొని ఉన్న కుటుంబం స్త్రీలా పిన యంగా తనవైపే చిరునవ్వుతోచూస్తూ నిలబడ్డ ఆమెను ఎవరా అనుకొంటూ జ్ఞప్తికి తెచ్చుకోడానికి ప్రయత్నం తేయసాగాడు.

"జ్ఞాపకంరాలేదా అన్నయ్యా" మళ్ళీ ఆమె ప్రశ్నించింది. కొంచెంకొంచెం జ్ఞాపకం రానాగింది. "శారదా" అప్రయత్నంగా అన్నాడు.

"అవునన్నయ్యా నేనే శారదను". సంతోషంతో పొంగిపోయింది తనను త్వరగా గుర్తుపట్టినందుకు.

"బాగున్నావా అన్నయ్యా"

* * *

ప్రశ్నకు జవాబుస్థానంలో గతంలో జరిగిన సంఘటన లీలగా జ్ఞాపకంరాగా "ఛీ...ఛీ" చీదరించుకొని వీనుడుగా ముందుకి నడవబోయాడు.

"అన్నయ్యా" ఈసారి ఆమె కంఠం జీరబోయి దుఃఖ పూరితంగా ఉంది.

సోదరభావంలో పిలిచిన 'అన్నయ్యా' పదం అతన్ని ముందుకి అడుగు వెయ్యనియ్యలేదు. వెనక్కి తిరిగిన మాధవరావుకి ఆమె విషాద వదనం చూసి కలవరపడిపోయాడు. కొంచెం బాధపడ్డాడు ఎంతకొంచెపడ్డాడా అని. "ఇప్పుడు నాకు వెళ్లయ్యింపియ్యా... ఇద్దరు పిల్లలు" తలవంచుకొని నేలను చూస్తూ చెప్పింది.

"ఏని ప్రశ్న పీడిలోనే మాయిల్లు" చేతితో చూపిస్తూ అంది. అశ్చర్యంతోపాటు లేశపోతే ఈ పీడబెల్లెలికోరికమన్నించి ఒకసారి మా ఆత్మీయతం తీసుకొని వెళ్ళనయ్యా. ప్రాదేయపూర్వకంగా అడిగింది.

ఎందుకో ఆ మాటలు మాధవరావు హృదయానికి కాకి తిరస్కరించలేక మౌనంగా ఆ పెను అనుసరించాడు గతాన్ని ఆలోచిస్తూ.

* * *

అవి కాలేజీ రోజులు. చదువే ధ్యేయంగా పెట్టుకొని గుంటూరు ప్రకాశం కాలేజీలో బి.కాం. ఆఖరి సంవత్సరం చదువుతున్న మాధవరావుకి ఇన్మలో జరగని మరవని సంఘటన జరిగిపోయింది.

పీడ కుటుంబంలోవున్నట్టిన మాధవరావు ఒక పీడిలో చిన్న గది అద్దెకు తీసుకొని వగలంతా ట్యూషన్లతో కష్టపడి (చెప్పుకొని) నైట్ కాలేజీలో చదువుకుంటూ పొట్ట పెలలో నుకుంటున్న రోజులు.

మాధవరావుది చిన్న పల్లెటూరు. అక్కడ స్కూలు చదువు పూర్తికాగానే ఉద్యోగం అంటూ పట్టణం బయలుదేరే కొడుకుని చూచి తండ్రి నాగభూషణం పట్టణంవద్దూ ఉద్యోగం వద్దూ మనకున్న ఒక ఎకరం పెట్టుపోలం సాగుచేసుకొంటూ దేవుడిచ్చే కలోగంతోత్రాగి బ్రతుకుదాం నీవే మీరా గడపదాటి వెళ్ళడానికి వీల్లేదన్నాడు తనకున్న సంతానం మాధవరావు ఒక్కడేకదా అనుకొని.

తల్లి మంగళాంబని శతవిధాల వేడుకొని ఇంటినుండి ఏమీ అడగనని పట్టుంపోయి కష్టపడి పైచదువులు చదివి మిన్నుబుగారబ్బాయిలా ఆఫీసరు కావాలన్న కోరికలో తల్లిని ఒప్పించి తోటి విద్యార్థి ముఖ్య స్నేహితుడు వర్మ చదువుకుంటున్న పట్నం గుంటూరు బయలుదేరాడు.

తండ్రికి మొదట్లో కోపంవచ్చినా రాను రాను కోపంపోయి అడపాదడపా కొడుకును చూడటానికివచ్చి ఉన్నదాంట్లో కాస్తుడబ్బుఇచ్చిపెట్టిపోతుండేవాడు. తన కొడుకుకూడా ఎపుడు తమ ఊరి జమీందారుగా మిన్నుబుగార్ల అబ్బాయిల్లా ఆఫీసరుగా తయారవుతాడా అని ఎదురుచూస్తూండేవాడు.

శారద మాధవరావు ఉంటున్న గది ప్రక్క వాటాలో ఉంటుండేవాడు. శేషాద్రి నల్గురు ఆడపిల్లలతండ్రి కావడంతో వాళ్ళ పెళ్ళిలు గుండెలమీద కుంపటిలా తయారయ్యి బాలీచాలని జీతంతో కూతుళ్ళపెళ్ళిళ్ళు చెయ్యలేక ఏలా జరిగేదో అలా జరుగుతుందన్న ఉద్దేశ్యంతో వదిలేసాడు.

పెళ్ళికి ఎదిగిన అమ్మాయిలలో శారద రెండోది వచ్చిన కొత్తలో రెండు మూడు రోజులకు ఒకసారి అయినా రామరాను రోజుకు మూడు నాలుగుసార్లు కల్పించుకొనిమాట్లాడేది మాధవరావుతో.

తను స్నానం చేయడానికి బావి దగ్గరకు వెళ్ళినపుడు నీళ్ళ బంకతో పిలిచేలా నిన్నుతూ దగ్గరగా రాసాగింది.

కెవ్వుమని అరవబోయి "ఏంటి ఇలా వచ్చావు... ఇంత రాత్రివేళ... తడిబడుతూ లేచిపోయాడు.

దగ్గరగా వచ్చి అతన్ని గట్టిగా కౌగిలించుకొంది "ఇప్పుడు చెప్పు" అంటూ.

భయంతో మాధవరావు ఆమె చేతుల్ని విడదీయడోయాడు ఇక తప్పదన్నట్టుగా, అతన్ని ఇంతా గట్టిగా పెనవేసుకొనిపోయి "నాన్న నాన్న" రకింపండి రకింపండి" అంటూ గట్టిగా అరచింది.

ఈ అరుపులకి ఆ యింటిలో ఉంటున్న నాలుగు కుటుంబాల ప్రక్క ఇంటిలో వాళ్ళు అక్కడచేరారు. అదిరా బాదరగా "ఏమయిందంటూ".

కనుపించిన దృశ్యాన్ని చూస్తూనే మేడమీద ఉంటున్న పుల్లారావు మాధవరావు మీదపడి బలంకొద్దీ నాల్గుతన్నులు తన్నాడు. అక్కడచేరిన వారిలో ఇద్దరు గట్టిగా పుల్లారావుని ఆపుతూ జరిగిన విషయం అడిగారు.

ఇదిగో ఈ దుర్మార్గుడు నీళ్ళకొరకని దావి దగ్గరకెళ్ళితూంటే నన్ను చెయ్యిపట్టుకొని లాగి బలవంతం చేయసాగాడు. ఏడుస్తూ ముక్కుపుటాలు ఎగురవేస్తూ చెప్పసాగింది. పుల్లారావు గారే రాబంటే నాగతి ఏమయ్యేదో వీర కొంగుతో కళ్ల నీళ్ళు ఒత్తుకుంటూ అంది.

ఓరి కౌర్యాగ్యుడా ఈ రోజు మా అమ్మాయిని రేపు ఇంకో అమ్మాయిని కూడా..... మాధవరావుపై విరచుకుపడ్డాడు. అవుదే బయటినుండి వచ్చిన శారద తండ్రి శేషాద్రి.

అప్పుడికే పుల్లారావు బలంగా తన్నిన తావులకు బాధలో గిలగిల లాడుతున్న మాధవరావు నోటిమాట రాక శేషాద్రి పైపు నోరు వెళ్లబెట్టి చూడసాగాడు జాలిగా నాదేం తప్పులేదన్నట్టు.

ఆస్థితిని చూసి శారద గర్వంగా నంతోషంతో చిన్నగా నవ్వుకొంది. ఏడుస్తూ చెయ్యిపట్టి లోపలికి తీసుకెళ్తున్న తల్లి బాలుగా.

"పిచ్చివాడు ఎంతో మంచివాడు కష్టపడి చదువుకుంటున్నాడని అనుకున్నానాని ఇటువంటి దౌర్జాన్యపు చేష్టలు చేస్తాడనుకోలేదురా, పీకిపిడం పొయ్యేకాలంలో, కసిగా తలోమాట అంటున్నారు.

"ఇక ఎస్తారు ఊరుకోండి ఎవరో బొక్కా కాలుపెట్టి బయటకు నెట్టారు. ఈ పీడిలోగాని ఈ ఊరులోగాని కన్పించవద్దని."

ఆ సమయంలో బావే శరణ్యం అన్పించింది. వ: బచ్చి ఏంపాపిస్తాం, ఎన్నో కష్టాల నెదుర్కొని బీఎయ్యాడలో ప్రమోటుగా బి.కాం. పూర్తిచేసి బ్యాంక్ ఆఫీసర్ల పరీక్షలో ప్యాసయ్యి ఆఫీసరుగా పట్నం చేరాడు.

"ఇంకా ఆలోచిస్తూనే ఉన్నావా అన్నయ్యా" జీవంలేని నవ్వుతో అంది.

"ఆ అబ్బెబే" కంగారుగా అన్నాడు ఆలోచనలోంచి తేరుకొంటూ.

"ఇదే మా ఇల్లు రండి లోపలికి."

"అమ్మా! అమ్మా అంటూ చుట్టూ చేరిన పావు బాబులు తల్లివెంట కొత్త వ్యక్తిని చూసి గుమ్మంలోనే నిలబడిపోయారు.

"మామయ్య" అంటూ పరిచయం చేసింది.

సంతోషంతో కుర్చీలో కూర్చున్న మాధవరావు దగ్గరికి చేరాడు.

"మరి...మరి మా ఇంటికి ఎప్పుడూ రావే మామయ్యా!" చొక్కా గుండీసరిచేస్తూ అడిగింది. పెద్దపాప.

"నీ పేరేంటి?" జవాబు ఏం చెప్పాలో అర్థంకాక మాట మారుస్తూ అన్నాడు.

"శ్రీ దేవి" అంది కళ్ళు అందంగా తిప్పుతూ.

"మరి నీపేరో" బాబు సుద్దేశించి అడిగాడు.

"మాధవ" మాధవరావు కూర్చున్న కుర్చీ చేతి పట్టుకొని ప్రేలాడుతూ అన్నాడు.

గతుక్కు మన్నాడు మాధవరావు పేరు వింటూనే.

"నా పేరు బాగుంది కదా! మామయ్యా" గర్వంగా అన్నాడు.

"నా పేరేబాగుంది కదా! కొత్త మామయ్యా!" గారంగా అడిగింది.

"ఓ ఇద్దరి పేర్లు బాగున్నాయి". ముద్దుగా జాలిగా మాట్లాడే వాళ్ళిద్దర్నీ దగ్గరగా తీసుకొంటూ అన్నాడు.

"కొత్త మామయ్యా మమ్మల్ని పార్కుకి.....

"బలే పాత మామయ్యే కొత్త మామయ్యంటావ్." కోపంగా అన్నాడు అక్కని చూస్తూ.

చిన్న మొఖం చేసుకొంది.

"పర్వాలేదు ఇద్దరికీ తల్లిబోలికలే చిన్నవా నవ్వుకొని ఇద్దర్నీ దగ్గరగా తీసుకొంటూ ఇప్పుడు చెప్పండమ్మా ఏంవిటి?" అన్నాడు.

"లేదు మామయ్యా! మా ఫ్రెండ్స్ అందర్నీ వాళ్ళనాన్నలు మామ్మలు పార్కులకి సినిమాలకి ఇంకా...ఇంకా ఎక్కడికో తీసుకెళ్తారు మామయ్యా!" కళ్ళు చక్రాల్లా తిప్పుతూ అశగా చూసింది మాధవరావు వైపు.

"అవును నువ్వు కూడా మమ్మల్ని తీసుకెళ్తావుకదా మామయ్యా" సంతోషంతో అన్నాడు మాధవ.

"బాబూ లోపలికి వెళ్ళి మామయ్యకు నీళ్ళు తీసుకురా". ఇద్దరూ అక్కడనుంచి లోపలికి వెళ్ళిపోయారు నీళ్ళు తీసుకురావడాని కని.

ఒక చేతిలో స్నీక్స్ హాట్స్ ఉన్న పళ్లెం రెండో చేతిలో ఉన్న కాఫీ గ్లాసును టేబుల్‌మీద పెడుతూ అంది.

"తీసుకో అన్నయ్యా".

ఒక నిముషం ఏదోజ్ఞాపకం వచ్చిన అమెలా లోపలికెళ్లి నిముషంలో తిరిగి వచ్చింది". చెయ్యి చాపనన్నయ్యా" అంటూంది. ఏ పంటా అని ఆశ్చర్యంగా చూస్తున్న మాధవరావును చూసి.

"అయ్యో కుడిచెయ్యి అన్నయ్యా భయపడకు ఏమి చెయ్యనులే" నవ్వుతూ అంది.

"కళ్లు మూసుకో".

కళ్లు తెరిచిన మాధవరావుకి చేతికి కట్టిన రాఖీని చూసి ఆశ్చర్యంతోపాటు సంతోషం కూడా కల్గింది.

"ఆ సంఘటన జరిగిన తర్వాత నేను చేసిన పని ఎంత తప్పో తెలిసింది. అన్నదమ్ములు లేని నాకు లోటుబట్టువులా బాధించుకొన్న నిన్ను కష్టపెట్టినందుకు నువ్వు అక్కడ నుంచి వెళ్ళిపోయిన తర్వాత చాలా బాధపడ్డా అన్నయ్యా!" పొర్లి వచ్చే కన్నీటిని వత్తుకుంటూ చెప్పసాగింది.

ఆ రోజునేచేసిన పొరపాటు జ్ఞాపకం వచ్చినప్పుడల్లా ఏడ్చుకున్నాన్నయ్యా. ఎక్కడ ఉన్నా నిన్ను కలవాలని క్షమాపణ చెప్పుకోవాలని అనుకొంటూ కుమిలి పోతుంటాను. అనుకోకుండా ఈ రోజు రాఖీపున్నమిరోజు నీవు కలవడం నా అదృష్టం అన్నయ్యా.

మూడు సంవత్సరాల క్రితం వెళ్ళయ్యి ఇక్కడికి వచ్చిన కొత్తలో దీని గురించి తెలిసె పీకోసం కొన్ని ఈ రాఖీ ... నాకు నమ్మకం ఉంది. నా జీవితంలో నీవెప్పుడైనా కలుస్తావని క్షమిస్తావని కూడా.

నీ మంచి మనస్సుతో ఈఅమాయకురాలు చేసిన తప్పును క్షమించి నన్ను కరించు అన్నయ్యా!" దీనంగా ఆతని ముందు తన శిరస్సు ఉంచింది. ఆశీర్వదించమంటూ.

కళ్ళ నీళ్ళ పర్యంతంకాగా, పసిబిడ్డల నుదాలతో దీర